ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 25, మే 2024 16 పేజీలు



# వీడని నర్సింగ్ విద్యార్థిని మృతి మిస్టరీ ..!

భద్రాచలం, ప్రభాతవార్త :
భద్రాచలం పట్టణంలోని మారుతీ నర్సింగ్ కళాశాలలో అనుమానాస్పద స్థితిన మృతి చెందిన కారుణ్య మృతి మిస్టరీ వీడలేదు. మృతురాలు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు భద్రాచలం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై విజయలక్ష్మి ప్రభాతవార్తకు తెలిపారు. ఇదిలా ఉండగా 2వ పేజీలో...

తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు
పలువురి ఆందోళనతో కళాశాల వద్ద ఉద్రిక్తత










## హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా మరో పదేళ్లు కొనసాగించే...
# కుట్ర

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:
హైద్రాబాద్‌ను మరో పదేండ్లపాటు కొనసాగించే కుట్ర జరుగుతుందని బీజేపితో కలిసి ఈ కుట్రకు పాల్పడుతుందని తెలంగాణ ప్రజలు ఏకమై తిప్పికొట్టాలని మాజీ మంత్రి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హరీష్‌రావు

2వ పేజీలో...



కేసీఆర్‌కు తెలంగాణతో ఉన్న సంబంధం పేగు బంధం లాంటిది
ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించండి
మాజీ మంత్రి హరీష్‌రావు

# నకిలీ విత్తనాలు అమ్మితే పిడియాక్ట్ నమోదు



2వ పేజీలో...






## ఫుడ్ సెక్యూరిటీ కార్డులకు
# మంగళం

అశ్వారావుపేట-ప్రభాతవార్త

డిజైన్ సమగ్రంగా మారిపోనున్నది
నాడు కేసీఆర్..నేడు రేవంత్
ప్రభుత్వం మారిన ప్రతీసారీ వింత ప్రయోగాలు
అర్హతలేని బోగస్ కుటుంబాల పరివేతకు రంగం సిద్ధం
పాన్-ఆధార్ లింక్‌తో కొత్త విధానం

మధ్య పేజీలో...

# హైదరాబాద్ ఉమ్మడి రాజదానిగా మరో పదేండ్లు కొనసాగించే కుట్ర

(మొదటి పేజీ తరువాయి..)

పిలుపునిచ్చారు. ఖమ్మం,నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. జిల్లాలోని సత్తుపల్లి, మధిర నియోజకవర్గంలోని బోనకల్లు, పాలేరు నియోజకవర్గంలోని బారుగూడెంలలో జరిగిన సభల్లో ఆయన ప్రసంగించారు. వచ్చే నెల 2తేదితో ఆంధ్ర, తెలంగాణకు ఉమ్మడి రాజదాని హైద్రాబాద్ గడువు ముగుస్తుందని చెప్పారు. అయితే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వాలు మరో పదేండ్లు కొనసాగించాలని కుట్ర పన్నుతున్నాయని చెప్పారు.అలాగే హైద్రాబాద్ కేంద్ర పాలిత ప్రాంతంగా చేసేందుకు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హైద్రాబాద్ తెలంగాణ ప్రజల హక్కు అని హైద్రాబాద్ తెలంగాణకు గుండెకాయ వంటిదని దానిని తెలంగాణ నుంచి వీడదీసే కుట్రలు మానుకోకపోతే ప్రజలు మరోసారి ఆత్మగౌరవ పోరాటానికి సిద్దపడాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ఖమ్మం జిల్లాలోని 7 మండలాలను ఆంద్రాలో కలిపి తెలంగాణకు ద్రోహం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం కోట్లాడిన కేసీఆర్‌కు కాంగ్రెస్, బీజేపి ఎత్తులను ఎదుర్కొవడం పెద్ద సమస్య కాదన్నారు. కేసీఆర్‌కు తెలంగాణతో ముడిపడి ఉన్న పేగుబందాన్ని ఎవరు వీడదీయలేరని చెప్పారు. నల్గొండ, వరంగల్, ఖమ్మం ఎమ్మెల్సీ సీటు రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి బీఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని మరో మారు మేధావులు, విద్యావంతులు, వృద్దులు, యువకులు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. రాకేష్‌రెడ్డిని గెలిపించుకుంటారా... అవినీతి,ఆరాచకాలకు, హత్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, మెగా డిఎస్సీ, 2లక్షల ఉద్యోగాలు తాము అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లో ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకులు ఒక నోటిఫికేషన్‌కూడా ఇవ్వలేకపోయారని అందుకే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి తీరాలని పిలుపునిచ్చారు. విద్యావంతులు, జ్ఞానవంతులకు ఈ ఎన్నికలకు పరీక్ష లాంటిదని సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. రైతులు, పేదలు, ఉద్యోగులు, బడుగు బలహీన వర్గాల కష్టాలు తెలిసిన బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే శాసన మండలిలో క్రీయాశీలక పాత్ర పోషిస్తారని, సమస్యలపై నిలదీస్తారని,ప్రజల తరుపున ప్రశ్నించే గొంతుక అవుతారని తెలిపారు. ఈ సభలల్లో ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు పెద్దిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాత మధు, ఖమ్మం జెడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

## విలీన గ్రామాల్లో శాశ్వత పరిష్కారం చూపాలి

## అధికారులకు జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఆదేశాలు

ఖమ్మం ప్రభాతవార్త:

తాగునీటి సరఫరాకు సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు.శుక్రవారం నూతన కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో త్రాగునీటి సరఫరా, వర్షాకాలం ముందస్తు చర్యలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో త్రాగునీటి సరఫరాకు ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వీలిన గ్రామాల్లో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. కొత్త ఆవాసాలు, భవనాల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన చోట త్రాగునీటి సరఫరాపై దృష్టి పెట్టాలన్నారు. త్రాగునీటి విషయమై ఫిర్యాదుపై వెంటనే స్పందించి, పరిష్కారం చూపాలన్నారు. తెరచివున్న బావులపై రక్షన గ్రిల్స్ ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయ భూముల్లో తెరచిన బావులతో ప్రమాదాలపై అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. నగరాల్లో హోర్డింగుల భద్రతపై దృష్టి సారించి వాటి స్ట్రక్చర్ పటిష్టతపై నివేదిక సమర్పించాలన్నారు. చెట్లకొమ్మల వల్ల ప్రమాదాల ఆస్కారం ఉన్న చోట వెంటనే తొలగింపుపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు అప్రమత్తంగా వుంటూ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్‌సురభి, మిషన్ భగీరథ ఎస్ఈ సదాశివకుమార్, ఇరిగేషన్ ఎస్ఈ డి.నర్సింగరావు, జెడ్పిసిఈవో వినోద్, డిపిఓ హరికిషన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే పిడియాక్ట్ నమోదు

## విత్తన డీలర్లు, ఏజెన్సీలు, డిస్ట్రిబ్యూటర్‌కు జిల్లా కలెక్టర్ హెచ్చరిక




ఖమ్మం ప్రభాతవార్త:

నకిలీ విత్తనాలు అమ్మితే పీడి యాక్ట్ నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ విపి.గౌతమ్ అన్నారు.శుక్రవారం నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పోలీస్ కమీషనర్ సునీల్‌దత్‌తో కలిసి, వ్యవసాయశాఖ అధికారులు, విత్తన డీలర్లు, విత్తన సరఫరా ఏజెన్సీలు విత్తన డిస్ట్రిబ్యూటర్‌లతో కలెక్టర్ అవగాహన సమాయత్తపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు డీలర్లు, ఫెర్టిలైజర్ షాపు యజమానులు నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు నిషేదిత పురుగు మందులు విక్రయించవద్దని, నిబంధనలకు విరుద్దంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, రైతులకు నష్టం కలిగిస్తే సహించబోమని తెలిపారు. మార్కెట్‌లో నకిలీ విత్తనాల విక్రయం జరగకుండా వ్యవసాయశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. నకిలీ విత్తనాలను అరికట్టడం కోసం జిల్లాలో పోలీస్, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ టీమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. వ్యాపారులు రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని కృత్రిమంగా సృష్టిస్తే చర్యలు తీసకుంటామని తెలిపారు. విత్తనాలు, ఎరువులు నిల్వచేసి అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని అన్నారు. రైతులకు విత్తనాలు అమ్మేటప్పుడు రశీదు తప్పకుండా ఇవ్వాలని, రశీదులో రైతు పేరు, ఏ విత్తన కంపెనీ తదితర అన్ని వివరాలు వ్రాయాలని, రైతు నుండి సంతకం తీసుకోవాలని అన్నారు. విత్తనాల స్టాక్ సాపులోకి రాగానే ఇన్వాయిస్ బిల్లులను సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులకు పంపాలని, రిజిస్ట్రర్లు నిర్వహించాలని అన్నారు. గత సంవత్సరం విత్తనాలు, పురుగు మందులు ఏవైనా నిల్వలు ఉంటే, వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించే బాధ్యత, రైతులకు అట్టి విశ్వాసం కల్గించే వ్యవసాయ అధికారులదేనని ఆయన తెలిపారు. జిల్లాలో పత్తి విత్తనాల కొరత లేదని, 5.25లక్షల ప్యాకెట్లు అవసరం ఉండగా, 5.60లక్షల ప్యాకెట్లు అలందుబాటులో ఉన్నాయన్నారు. ఒక బ్రాండ్ మంచిదని రైతుల్లో ప్రచారం చేయకూడదని, రైతులకు మంచి సలహాలు ఇవ్వాలని, విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల వాడకంపై అవగాహన కల్గించాలని అన్నారు. లైసెన్స్ సస్పెండ్ అయిన వారు వేరే వారి పేరుపై లెసెన్స్ తీసుకొని షాపులు నడిపితే చర్యలు చేపట్టాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాల్లో విత్తనాల అమ్మకాలపై నిఘా పెట్టాలని ఆయన తెలిపారు. కాటన్ బిజి3 వెళ్ళొద్దని, ఇట్టి రకాన్ని దేశంలో నిషేదించారని, రైతులు మోసపోకుండా చూడాలన్నారు. నెల రోజుల వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులు నష్టపోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో పోలీస్ కమీషర్ సునీల్‌దత్ మాట్లాడుతూ నకిలీ విత్తనాల విషయంలో జిల్లాలో గత 10 సంవత్సరాల్లో 50కేసులు నమోదైనట్లు తెలిపారు. సరియైన ప్యాకింగ్ లేకుండా రకరకాల పేర్లతో ఉన్న విత్తనాలు రైతులు కొనొద్దని అన్నారు. కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని, ఇటువంటి వారి సమాచారం అందించాలని అన్నారు. విత్తన డీలర్లు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలన్నారు. నకిలీ విత్తనాలతో రైతులకు ఆర్దికంగా, శ్రమ పరంగా ఎంతో ప్రభావం చూపుతుందని, ఇది వారి కుటుంబంలో ఎన్నో సమస్యలు తెస్తుందని ఆయన అన్నారు. నకిలీ విత్తనాలు అమ్మేవారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమీషనర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల, జిల్లా ఉద్యానవన అధికారి వెంకట రమణ, సీడ్స్ కార్పొరేషన్ ఆర్ఎంఎన్ భిక్షం, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు మండల వ్యవసాయ అధికారులు, విత్తన డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు, ఏజెన్సీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళన విరమించిన లారీ, టిప్పర్‌ల యజమానులు

సత్తుపల్లి, మే 24,ప్రభాతవార్త:



సత్తుపల్లి లారీ అసోసియేషన్ ఆఫీస్ వై జంక్షన్ వద్ద లారీ, టిప్పర్ అసోసియేషన్ ఓనర్స్ గత కొద్ది రోజులుగా చేస్తున్న నిరసన దీక్షను శుక్రవారం ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయ కులు డా. మట్టా దయానంద్ నిమ్మరసం ఇచ్చి సమ్మె విరమింపజేశారు. తమ లారీలకు బొగ్గు లోడింగ్ 40 శాతం వరకు ఇవ్వాలని, గత కొన్ని రోజులుగా లారీ అండ్ టిప్పర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చేస్తున్న సమ్మె పట్ల జిల్లామంత్రి వర్యులు రాష్ట్ర ప్రభుత్వంతో మరియు సత్తుపల్లి సింగరేణి యాజమాన్యంతో , ప్రభుత్వ అధికారులతో వారి సమస్యల పరిష్కారం దిశగా చర్చించి వారి నిరసన దీక్షను నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. మొదటి నుండి మాకు అండగా ఉంటూ అన్ని విధాలుగా సహకరిస్తూ వస్తున్న ఎమ్మెల్యే డా.రాఘమయి, దయానంద్‌లకు ఎల్లవేళలా అండగా ఉంటామని లారీ, టిప్పర్ అసోసియేషన్ వారు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో లారీ, టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండపల్లి రమేష్‌రెడ్డి, విశ్వనాథం, ఐ. శ్రీను ఉన్నారు.

# వీడని నర్సింగ్ విద్యార్థిని మృతి మిస్టరీ ..!

(మొదటి పేజీ తరువాయి..)





శుక్రవారం ఉదయం మారుతీ నర్సింగ్ కళాశాల వద్ద తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. కుటుంబసభ్యులు, బంధువులు, దళిత,విద్యార్థి,పలు సంఘాలు ఆందోళన చేపట్టారు. ర్యాలీ నిర్వహించారు. విద్యార్థిని మృతికి కారకులైన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కళాశాలను సీజ్ చేయాలని నినాదాలు చేశారు. ఇదే సమయంలో అక్కడికి కళాశాల నిర్వాహకులు డా.ఎస్.ఎల్.కాంతారావు చేరుకోవడంతో ఆయనపై ఆందోళన కారులు దాడి చేసే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో ఆందోళనకర పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకుని వచ్చారు. కాగా కారుణ్య మృతదేహానికి భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు. ఇదిలా ఉండగా అనుమానస్పద స్థితిలో గురువారం ఉదయం మృతిచెందిన కారుణ్యకు ఎలా గాయాలు అయ్యా యన్నది ఇంకా వెలుగులోకి రాలేదు. కింది ఫ్లోర్ నుంచి పై ఫ్లోర్‌కు ఎందుకోసం ఆ విద్యార్థిని వెళ్ళింది ..? అక్కడ ఏం జరిగింది అన్నది అంతుచిక్కడం లేదు. ఈ విద్యార్థినికి బలమైన గాయాలు అయ్యి మృతిచెందడానికి దారి తీసిన పరిస్థితులు ఏమిటా అన్నది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. పోలీసులు అన్ని కోణాల్లో విచారిస్తే కానీ అసలు విషయం బయటపడే అవకాశం లేదు.

# రాకేష్ రెడ్డిని గెలిపించి కేసిఆర్‌కు కానుకగా ఇవ్వాలి

మాజీ మంత్రి హరీష్‌రావు

బోనకల్, మే 24, ప్రభాతవార్త

బోనకల్ మండలంలో ఎస్ఆర్ పంక్షన్ హాల్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మధిర నియోజకవర్గ ఇన్‌ఛార్జి, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు అధ్యక్షతన మధిర నియోజకవర్గ స్థాయి పట్టభద్రుల, బిఆర్ఎస్





ముఖ్య నాయకులు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రి హరీష్‌రావు ప్రసంగిస్తూ రాకేష్‌రెడ్డి విద్యావంతుడని ఇలాంటి విద్యావంతుడు గెలవడం వలన పట్టభద్రుల ప్రశ్నించే గొంతుక ఉంటుందని అన్నారు. జర్నలిస్టు ముసుగులో వందల కోట్లు సంపాదించి బ్లాక్‌మెయిల్ చేస్తూ 46 కేసులు ఉన్న అధికార పార్టీ తొత్తు, ఒక చీటర్‌ను ఓడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతమధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మధిర ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయకర్త తిరుమలరావు, వివిధ హోదాల్లో ఉన్న బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మూడు రోజుల నుండి పోలీస్‌ల

# అదుపులో ఇన్‌స్టాగ్రామ్ నిందితుడు

**- ముగ్గురిని హత్య చేసిన నిందితులు 24 గంటల్లో రిమాండ్-పోలీస్‌ల వైఖరిపై ప్రజల్లో అసహనం**

తల్లాడ, మే 24, ప్రభాతవార్త

జన్మనిచ్చిన తల్లిని, ఇద్దరు కుమార్తెలను ఘోరంగా హత్య చేసిన నిందితుడిని ఇరవై నాలుగు గంటల వ్యవధిలోనే రిమాండ్ చేసిన రక్షక భటులు ఇన్‌స్ట్రాగ్రాం ద్వారా ఓ మహిళను మచ్చిక చేసుకుని రూ. 12 లక్షల డబ్బులు వసూలు చేసిన వ్యక్తిని మూడు రోజుల నుండి బయట ప్రపంచానికి తెలియకుండా విచారించడంతో తల్లాడ పోలీస్‌ల వ్యవహార శైలిపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. జనగామ జిల్లా, పచ్చున్నపేటకు చెందిన బాలకృష్ణ అనే వ్యక్తి తల్లాడకు చెందిన మహిళను ఇన్‌స్ట్రాగ్రాం ద్వారా పరిచయం చేసుకుని డబ్బులు గుంజడమే గాక పెళ్ళి చేసుకుంటానని నమ్మబలికి దగ్గర య్యాడు. అంతటితో ఆగక అత్యాశతో ఇంకా డబ్బులు ఇవ్వాలని లేదంటే నీ ఫొటోలు మార్ఫింగ్ చేసి ఇన్‌స్ట్రాగ్రాంలో ఫార్వాడ్ చేస్తానని చెప్పడంతో సదరు మహిళ భయపడి స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీస్‌లు బాలకృష్ణను తల్లాడకు తీసుకువచ్చి రహస్యంగా విచారించ డంలో పోలీస్‌ల వైఖరి పరాకాష్టగా మారింది. చట్టం దృష్టిలో ముగ్గురు వ్యక్తులను దారుణంగా హత్య చేసిన నిందితుడిపై కఠినంగా వ్యవహరించకుండా మహిళకు మాయమాటలు చెప్పి ఇన్‌స్ట్రాగ్రాంలో ఫొటో పెడతానని



బెదిరించిన నిందితుడిని 68 గంటలకు పైగా బంధించిన సంఘటన పోలీస్‌ల అత్యుత్సాహానికి అద్దం పట్టినట్లుంది. చట్టం దృష్టిలో వేర్వేరు సంఘటనలో నిందితులపై కఠినంగా వ్యవహరిం చాల్సిన అవసరం పోలీస్‌పై ఉన్నా ఎందుకు మౌనంగా ఉండి ఇలాంటి వ్యవహారాలు ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదు. చట్టం దృష్టిలో హత్య చేసిన నిందితుడు మాయమాటలు చెప్పి డబ్బులు తీసుకున్న వ్యక్తి నిందితులే. అయితే ముగ్గురు అభం శుభం తెలియని కుటుంబ సభ్యులను దారుణంగా హత్య చేసిన దుర్మా ర్గుడిని, అతనితో సహజీవనం చేసిన మహిళను తీసుకువచ్చి ఆఘమేఘాలపై రిమాండ్‌కు తరలించిన పోలీస్‌లు ఒక మహిళను మోసం చేసిన సంఘటనలో అదే తరహాలో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించకుండా ఉండటం పట్ల ఫ్రెండ్లీ పోలీస్ విధానంపై ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

నేరం జరిగిందన్న సమాచారంతో కేసులు నమోదు చేసి, విచారణ చేపడుతున్న పోలీస్‌లు సదరు కేసుల్లో తాము నిర్వహించిన పాత్ర సదరు నేరాలకు సంబంధించిన బాధ్యులైన వ్యక్తులపై తీసుకున్న చర్యలను గోప్యంగా ఉంచాల్సిన అవసరం లేదు.

సమాజంలో జరుగుతున్న నేర సంబంధాల అంశాలపై దృష్టి సారించాల్సిన పోలీస్‌లు సమాజానికి హేతువుగా మారిన వ్యక్తులు, క్రిమినల్స్ పై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు వారి ఉనికిని సమాజానికి వెల్లడయ్యే విధంగా మీడియా ద్వారా సమాచారాన్ని వెల్లడించాల్సిన పోలీస్ యంత్రాంగం చాటుమాటు వ్యవహారాలకు ఓ మాదిరిగా కరుడు కట్టిన నేరగాళ్ళను సైతం దుప్పటి ముసుగు వేసి రహస్యంగా కోర్టుకు తరలిస్తుండటం పట్ల విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని అమలు చేస్తున్న పోలీస్‌శాఖ సమాజంలో నేరాల నియంత్రణకు ప్రజల సహకారాన్ని కోరుతూ ఉన్న క్రమంలోనే నేరస్థుల వివరాలను కూడా ప్రజలకు తెలియజేయడం ద్వారానే లక్ష్యం నెరవేరుతోందనే విషయాన్ని గుర్తించాల్సిన అవసరం పోలీస్‌లపై ఉంది.

## తీన్మార్ మల్లన్నను గెలిపించండి

కామేపల్లి, మే 24 ప్రభాతవార్త :

ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కామేపల్లి మండలంలోని సాతానిగూడెం, బాసిత్ నగర్, జగన్నాథ్ తండా, టేకులపల్లి, మద్దులపల్లి గ్రామాలలో పర్యటించి పట్టభద్రులను కలిసి చైతన్య స్ఫూర్తిగా నిలిచిన తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. యాదవ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలు నుండి తన సొంత యూట్యూబ్ ఛానల్ ద్వారా తెలంగాణ ప్రజలను చైతన్య పరుస్తూ కెసిఆర్ ని ఓడించి కాంగ్రెస్ పార్టీ విజయంలో కీలకపాత్ర వహించిన వ్యక్తి తీన్మార్ మల్లన్న అని, ఎప్పటికప్పుడు ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రశ్నించే తత్వం ఉన్న తీన్మార్ మల్లన్న ను గెలిపించుకొని శాసనమండలికి పంపించ వలసిన అవసరం ఉన్నదని అన్నారు. గతంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే అధికార పార్టీ అక్రమ కేసులు బనాయించి మల్లన్న ను జైలుకు పంపించడం జరిగిందని, ఇప్పటికీ పోలీస్ స్టేషన్‌లకు, కోర్టుకి వాయిదాలకు తిరుగుతూ వున్నాడని, ఎన్ని నిర్భంధాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలను చైతన్య పరుస్తూ ఈనాటికీ యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రజలకు దగ్గరవుతున్న మల్లన్న కు పట్టభద్రులంతా ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మల్లి బాబు యాదవ్ కోరారు. ఈ కార్యక్రమలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్, సొసైటీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, కీసర నర్సిరెడ్డి, ఎంపీటీసీలు రాంరెడ్డి జగన్నాథ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, జి.గబ్రు

## నేరాలు-దారుణాలు

### రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు

నేలకొండపల్లి, మే 24 ప్రభాతవార్త:



నేలకొండపల్లి లోని ఎన్ఎస్‌పి కాలువ వద్ద శుక్రవారం మోటార్ సైకిల్ పై నుంచి జారి పడి గోపి సీతారావమ్మ అనే మహిళకు తీవ్రంగా గాయాలైనాయి. సూర్యాపేట జిల్లా సిరికొండ నుంచి తన కుటంబ సభ్యుడి మోటార్ సైకిల్ పై వెనక కూర్చుని గోపి సీతారావమ్మ నేలకొండపల్లికి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెప్పారు. గాయపడిన గోపి సీతారావమ్మను నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్‌కు వైద్యం నిమిత్తం అంబులెన్స్‌లో తరలించి వైద్య చికిత్సలు జరిపారు.

### ఆరు నెలలైనా హామీలు అమలుచేయరా...?
### రైతులకు మద్దతుగా అసెంబ్లిను స్థంభింపజేస్తాం...
### ట్రాక్టర్లు వేసుకుని అసెంబ్లికి రండి....
### రైతులకు మాజీ మంత్రి హరీష్‌రావు పిలుపు



తల్లాడ, మే 24, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయాలని అసెంబ్లిలో రైతుల పక్షాన పోరాటం చేస్తామని రైతులు కూడా ఛలో అసెంబ్లికి తరలిరావాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు పిలుపునిచ్చారు. శుక్రవారం నూతనకల్ వద్ద రైతులతో మాట్లాడుతూ కేసీఆర్ రేవంత్‌రెడ్డికి తేడా తెలిసిందా అని అక్కడే ఉన్న రైతులతో సంభాషించారు.



వ్యవసాయంపై రాష్ట్ర మంత్రులు మతిలేని ఆరోపణలు చేస్తున్నారని కొందరు మంత్రులు మాజీ ముఖ్యమంత్రిపైనే నేరుగా ఆరోపణలు చేస్తూ కాలాయాపనచేస్తున్నారని విమర్శించారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రెండు లక్షల పంట ఋణాలు, రూ. 7500లు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విధానం నోటితో మాట్లాడి నొసటితో కాలాయాపన చేస్తున్నారని, హామీలు అమలుచేయకుండా కాలయాపన చేస్తూ ప్రభుత్వంపై పట్టుకోల్పోతున్నారని వెల్లడించారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కావస్తున్నా ప్రభుత్వంపై పట్టు సాధించలేకపోయారని ఎద్దేవా చేశారు. జీలుగులు సొసైటీ కార్యాలయానికి చేరి పది రోజులు కావస్తున్నా రైతులకు నేటి వరకు పంపిణీ చేయలేదని అక్కడే ఉండి ఏఓ యండి. తాజుద్దీన్‌తో మాట్లాడి రైతులకు ఇబ్బంది కలగకుండా జీలుగులు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దగ్గుల శ్రీనివాసరెడ్డి, తూము శ్రీను, నాయుడు శ్రీను, శెట్టిపల్లి లక్ష్మణరావు, పాల్గొన్నారు.

నాయక్, మండల పార్టీ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, ఇమ్మడి రామనాథం, కాట్రాల వీరబాబు, భూక్య కిషన్, బానోత్ రాందాస్, జాజిరి రాము, వీరన్న, దుబాయ్ రవి, కోలం రమేష్, ధరావత్ బాబు, గుగులోత్ కుమార్, సూర నాగేశ్వరరావు, ధరావత్ బాబు, కన్నబోయిన శ్రీను, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# ఆదివాసీ ఆరోగ్యాల వైద్యశాఖ అప్రమత్తంగా ఉండాలి

-గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

*భద్రాచలం, ప్రభాతవార్త :*

ఆదివాసీ గిరిజన గ్రామాలలోని గిరిజన కుటుంబాలు అకాల వర్షాలు, రాబోయే వర్షాకాలంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని వైద్య ఆరోగ్య శాఖ, వైద్య సిబ్బంది సలహాలు, సూచనలు పాటించి అనారోగ్య భారిన పడకుండా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య సిబ్బంది గిరిజన గ్రామాలల్లో గృహ సందర్శన సమయంలో గర్భిణీ స్త్రీలకు ప్రతి గర్భిణీ స్త్రీ తొందరగా రిజిస్ట్రేషన్ చేయించుకుని ఆశ వర్కర్, ఏఎన్ఎం సహాయంతో అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించుకోవాలని, గర్భిణీ స్త్రీలకు రక్తం తక్కువ ఉన్నట్లయితే ఐరన్ పోలిక్ యాసిడ్ మింగించి రక్తం పెరిగే విధంగా సూచనలు, సలహాలు ఇస్తూ ఉండాలని, గర్భిణీ స్త్రీలకు 9 గ్రాముల కంటే రక్తం తక్కువ ఉన్నట్లయితే తప్పనిసరిగా వైద్యాధికారిని సంప్రదించి ఐరన్ సుక్రోస్ ఇంజక్షన్‌లను ఎక్కించుకోవాలని ఏడు గ్రాముల కంటే తక్కువ ఉన్నట్లయితే భద్రాచలం ఏరియా ఆసుపత్రికు పంపించి రక్తం ఎక్కించే విధంగా చూడాలని, గర్భిణీ స్త్రీలకు హిమోగ్లోబిన్ శాతం తరుచూగా తక్కువగా ఉన్న వారికి తప్పనిసరిగా సికిల్ ఎన్నిమియా, తలసేమియా రక్త పరీక్షలు చేయించవాలని, చిన్న పిల్లలకు పుట్టినప్పటికి నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికి అన్ని రకాల వ్యాధి నిరోధక టీకాలను క్రమం తప్పకుండా ఇప్పించే విధంగా చూడాలని, చిన్నపిల్లల్లో మాల్ న్యూట్రిషన్ ఉన్నట్లయితే ఐసీడీఎస్ సిబ్బంది సహకారంతో గుర్తించి వారిని భద్రాచలంలో గల ఎన్ఆర్‌సీ సెంటర్‌కు పంపించాలని, గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం జరిగేలా వారికి అవగాహన కలిగించాలని, రాబోయే వర్షాకాలంలో గిరిజన గ్రామాలలో ఉన్న పాఠశాలలు, వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలో వైద్య సిబ్బంది విధిగా సందర్శన చేసి నీరు నిల్వ ఉన్నట్లయితే



ప్రధానోపాధ్యాయులు సహాయంతో నీటి గుంటలో ఆయిల్ బాల్స్ టీమపాస్ వేసి దోమల యొక్క అభివృద్ధి చెందకుండా చూసినట్లయితే దోమల వల్ల వచ్చే డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, బోదకాలు, మెదడువాపు వ్యాధుల నుంచి రక్షించబడవచ్చని, వచ్చే నెల 15వ తేదీ నుంచి సమస్యాత్మక గ్రామాల్లో ప్రభుత్వం తరుపున దోమల మందు పిచికారి చేస్తారు కనుక ఈ విషయాన్ని గ్రామ కార్యదర్శి సహకారంతో అందరికి తెలియజేయాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో బ్రిడ్జిలు, ప్రాజెక్టులు వివిధ కట్టడాలలో పనిచేసే వర్కర్స్ మైగ్రేషన్ వారిని గుర్తించి వారికి వైద్య సలహాలు, సూచనలు ఇచ్చి వివిధ రకాల వ్యాధుల భారిన పడకుండా సలహాలు ఇస్తూ ఉండాలని, వర్షాకాలంలో వ్యాధుల గురించి గ్రామపంచాయతీలు, మండల స్థాయిలో కో.ఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేసి అందరికి అవగాహన కల్పించినట్లయితే గిరిజన ప్రజలు అంటువ్యాధుల భారిన పడకుండా వారిని వారు రక్షించుకోవచ్చునని ఆయన అన్నారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో బలగాలకు, మావోల మధ్య ఎదురుకాల్పులు

-బలగాల యూనిఫాంలో మావోయిస్టు మృతదేహం లభ్యం

*చర్ల, ప్రభాతవార్త :*

ఛత్తీస్‌ఘడ్‌లోని నక్సల్స్ ప్రభావిత నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో యూనిఫాంలో ఉన్న నక్సలైట్ మరోసారి మరణించిన సంఘటన చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే నారాయణపూర్, బీజాపూర్ జిల్లాల సరిహద్దులోని పల్లెవాయి హందవాడ ప్రాంతంలో ప్లాటూన్ నెంబర్ 16, ఇంద్రావతి ఏరియా కమిటీకు చెందిన సీనియర్ నక్సలైట్లు గుమిగూడి సమావేశం నిర్వహించడం ద్వారా పెద్ద సంఘటనకు ప్రణాళికలు రచిస్తున్నారనే సమాచారం మేరకు నారాయణపూర్, దంతెవాడ, బస్తర్ జిల్లాల డీఆర్‌జీ, బస్తర్ ఫైటర్స్, ఎస్‌టీఎఫ్ బృందాలు జాయింట్ నక్సల్ పెట్రోలింగ్ సెర్చ్ ఆపరేషన్‌కు నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో నక్సలైట్లు తారస పడడంతో ఇరువురి మధ్య కాల్పులు ప్రారంభమయ్యాయి. ఈ ఎన్‌కౌంటర్ మధ్యలో నక్సలైట్లు బ్యాక్‌పుట్‌పై వచ్చి పారిపోవడం జరిగింది. కాల్పుల అనంతరం సైనికులు సోదాలు నిర్వహించగా .. సైనికుల యూనిఫాం ధరించిన నక్సలైట్ మృతదేహాన్ని కొనుగొన్నారు. చుట్టూ చెల్లాచెదురుగా ఉన్న రక్తంను బట్టి సైనికులు తీవ్రంగా గాయపడినట్లు భావిస్తున్నారు.

## మా గ్రామానికి మంచినీటి సమస్య తీర్చండి

-అడవిరామవరం గ్రామస్తుల మొర


*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*




దుమ్ముగూడెం మండల పరిధిలోని అడవిరామవరం గ్రామంలో నెలకొని ఉన్న మంచినీటి సమస్యను అధికారులు పరిష్కరించాలని సీపీఐ (ఎం.ఎల్) మాస్‌లైన్ అనుబంధ సంఘం అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం డివిజన్ అధ్యక్షుడు సున్నం వీరభద్రం అధికారులను డిమాండ్ చేశారు. అడవిరామవరం గ్రామంలో మిషన్ భగీరథ ఓవర్ హెడ్ ట్యాంకు వద్ద గ్రామస్తులతో సమావేశం అయ్యి మాట్లాడుతూ .. గత రెండు సంవత్సరాలుగా మిషన్ భగీరథ నీళ్ళు గ్రామస్తులకు అందడం లేదని, ఎన్ని సార్లు అధికారులకు విన్నవించుకున్న సమస్య సమస్యగానే ఉందని ఆయన దుయ్యబట్టారు. నిరూపయోగంగా ఉన్న పైపులైన్‌లు తప్ప అందులో మంచినీరు రావడం లేదని, ఇంకెన్నాళ్ళు ఈ గ్రామస్తులు మంచినీటి ఎద్దడిని ఎదుర్కోవాలని గ్రామస్తులు ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అడవిరామవరం గ్రామస్తులకు మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నూపా అర్జున్, నారాయణ, కట్టూరి శంకర్, బాబురావు, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించండి

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా మొదటి ప్రాధాన్యత ఓటు ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నకు వేసి అత్యధిక మెజారిటీ అందించాలని శుక్రవారం స్థానికంగా ఎన్నికల ప్రచారానికి బూర్గంపహాడ్ కాంగ్రెస్ శ్రేణులు శ్రీకారం చుట్టారు. టౌన్ ప్రెసిడెంట్ మందా నాగరాజు, ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భజన సతీష్ కుమార్, దేగల ధర్మయ్య, దుద్దుకూరి రమేష్, చిర్రా నాని, చంద్రు బాలకృష్ణ, దుద్దుకూరి రామకృష్ణ, గొల్లపూడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


## స్వతంత్ర్య అభ్యర్థి జల్లారపు రమేష్ గెలుపు కోసం ప్రచారం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

రానున్న ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న కళాకారుడు జల్లారపు రమేష్ గెలుపు కోసం దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన ప్రముఖ కళాకారుడు పిలకా నాగేందర్‌రెడ్డి దుమ్ముగూడెం మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని కోయనర్సాపురం, రామచంద్రునిపేట, చెరుపల్లి, సీతానగరం, చర్ల మండలంలోని పులిగుండాల తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి కళాకారుడు రమేష్‌కు ఓటు వేయాలని పట్టభద్రుల ఓటర్లను ఆయన అభ్యర్థించారు. నిరుద్యోగుల సమస్యలపై పోరాడే నీతి నిజాయతీ గల అభ్యర్థులను ఎమ్మెల్సీగా ఎన్నుకోవాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



రానున్న ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాంపై దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు మాట్లాడుతూ .. ప్రతి గ్రామంలో పట్టభద్రుల ఓటర్లను గుర్తించి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన తీన్మార్ మల్లన్నకు ఓటు వేసే విధంగా కృషి చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలుపుకు సైనికుల్లా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు కుంజా శ్రీనివాసరావు, తెల్లం హరికృష్ణ, దర్శి సాంబశివరావు, మట్టా వెంకటేశ్వరరావు, సరియం వీరాజు, అన్నెం నారాయణమూర్తి, కెల్లా శేఖర్, గడ్డం బాలాజీ, తోటమళ్ల సంగీతరావు, లంకా రాంప్రసాద్, పిలకా వెంకటరమణారెడ్డి, లంకా శివకుమార్, కణితి సమ్మయ్య, జిలకర్ర వెంకటేశ్వరరావు, తోటమళ్ళ సుధాకర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## మూతపడిన ప్రభుత్వ పాఠశాలలను తెరిపించాలి

-ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఒక టీచర్‌ను కేటాయించాలి

-టీపీటీఎఫ్

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



ప్రతి ఆవాస ప్రాంతంలో పాఠశాలలను ఏర్పాటు చేయాలని, అన్ని మేనేజ్‌మెంట్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను విడుదల చేయాలని, టీఆర్టీ నిర్వహించి ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాలని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) జిల్లా అధ్యక్షుడు బి.రాజు, ఉపాధ్యక్షుడు టి.నతీబాబు, ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు ఎం.రామాచారిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణంలోని టీపీటీఎఫ్ కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సభ్యుల సమావేశంలో వారు మాట్లాడుతూ .. విద్యాహక్కు చట్టం -2009 ప్రకారం 6 నుంచి 14 సంవత్సరాల బాలబాలికలు ఉచిత నిర్బంధ విద్యను ఒకట నుంచి 8వ తరగతి వరకు హక్కుగా పొందవచ్చునని, విద్యా హక్కు చట్టం అనేది బాలబాలికలందరికి నాణ్యమైన, సమానమైన విద్యను అందించడంతో పాటు పాఠశాలలను అందుబాటులో ఉంచాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వాలపై ఉందని సూచించిందని, కానీ గత దశాబ్ద కాలంలో తెలంగాణ రాష్ట్రంలోని అనేక గ్రామపంచాయతీలలో, ఆవాస ప్రాంతాలలో పాఠశాలలు మూతబడి ఉన్నాయని మండిపడ్డారు. ఆవాస ప్రాంతాలలో కొత్త పాఠశాలలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మూసి వేసిన పాఠశాలలను తిరిగి తెరిపిస్తామని ప్రకటించడాన్ని ఆహ్వానిస్తున్నామని, దానికి తగిన సమాజ ఆమోద కార్యాచరణ రూపొందించాలని కోరారు. ఇంచార్జీలతో నిర్వహించబడుతున్న ఎంఈవో, డీఈవో తదితర ముఖ్యమైన పర్యవేక్షణ పోస్టుల్లో రెగ్యులర్ పద్ధతిలో పర్యవేక్షణ అధికారులను వెంటనే నియమించాలని, అలాగే ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కారుణ్య మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి

-కళాశాలను తక్షణమే సీజ్ చేయాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని మారుతీ నర్సింగ్ కాలేజీలో విద్యార్థిని కారుణ్య మృతికి కారకులైన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని కాలేజీను సీజ్ చేయాలని టీపీసీసీ ఎస్టీ సెల్ స్టేట్ కో.ఆర్డినేటర్ తెల్లం నరేష్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నిందితులు ఎంతటి పెద్ద వారు అయిన గుర్తించి శిక్ష పడేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అడ్డగోలుగా కాలేజీను నిర్వహిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకుని కళాశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.

# రెండు గ్రామాల మధ్య చిచ్చుపెట్టిన చెరువు మట్టి

- మట్టి తవ్వకాల పర్మిషన్లో ఇరిగేషన్ డీఈ ఇష్టారాజ్యం
-ముడుపులు తీసుకొని కమర్షియలకే పర్మిషన్లు ఇస్తున్న వైనం
- చెరువుమట్టి వివాదంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న సామాన్య ప్రజలు, వాహనదారులు
- మట్టి ట్రాక్టర్లను అడ్డుకొని నిరసన తెలిపిన గ్రామస్థులు





(మధిరరూరల్-ప్రభాతవార్త):

మధిర మండలంలోని పలు గ్రామాల్లో చెరువుల్లోని మట్టి తరలింపుకు ఇరిగేషన్ అధికారులు ఇష్టానుసారం అనుమతులు ఇస్తుండటంతో పలు గ్రామాల మధ్య వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. రైతుల పేర్లతో కొంతమంది అక్రమార్కులు చెరువుల్లోని మట్టిని తోడేస్తూ ఇతర ప్రాంతాలకు అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఇదేమని రైతులు ప్రశ్నిస్తే తమ వద్ద ఇరిగేషన్ అధికారుల ఫర్మిషన్‌లు ఉన్నాయంటూ అక్రమార్కులు బెదిరింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలు మెండుగా విన్పిస్తోన్నాయి. తమ పొలాలకు మట్టి తోలుకొనేందుకు ఇరిగేషన్ అధికారులకు ఎన్నిసార్లు దరఖాస్తులు చేసినా తమకు పర్మిషన్లు ఇవ్వడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇరిగేషన్ అధికారులు అందినకాడికి డబ్బులు దండుకొని మట్టి వ్యాపారులకు పర్మిషన్లు ఇస్తూ తమకు అన్యాయం చేస్తున్నారని రైతులు వాపోతున్నారు.

## రెండు గ్రామాల మధ్య చిచ్చుపెట్టిన చెరువు మట్టి....

మధిర మండల పరిధిలోని మాటూరు రెవెన్యూకు సంబంధించిన భూముల్లోకి అదే గ్రామ చెరువు నుంచి మట్టిని తోలుకునేందుకు పక్కనే ఉన్న నాగవరప్పాడు గ్రామానికి చెందిన రైతుకు ఇరిగేషన్ డీఈ పర్మిషన్ ఇచ్చారు. మా చెరువు నుంచి మట్టిని తోలోదంటూ మాటూరు, మాటూరుపేట గ్రామాల రైతులు నాగవరప్పాడు గ్రామం రైతులను అడ్డుకోవడంతో వివాదం మొదలైంది. గతంలో కూడా ఇదే చెరువు మట్టి విషయమై ఈ రెండు గ్రామాల మధ్య వివాదం తలెత్తడంతో ఇరిగేషన్ అధికారులు ఇచ్చిన పర్మిషన్‌ను ఉపసంహరించుకోవడంతో అప్పట్లో వివాదం సద్దుమణిగింది. ఈ క్రమంలో గురువారం మాటూరుపేట చెరువు నుంచి మట్టిని మర్లపాడుకు తరలిస్తున్న ట్రాక్టర్లను నాగవరప్పాడు గ్రామస్థులు అడ్డుకొని నిరసన తెలిపారు. తమకు ఇరిగేషన్ అధికారులు పర్మిషన్లు ఇచ్చారని మీరెవరూ మమ్మల్ని అడ్డుకోవడం ఏంటంటూ తీవ్ర వాగ్వివాదానికి దిగారు. దీన్ని మనస్సులో పెట్టుకున్న మాటూరుపేట గ్రామానికి చెందిన కొంతమంది శుక్రవారం నాగవరప్పాడు, మాటూరుపేట మీదుగా మధిర వచ్చే ప్రజలను అడ్డుకోవడం వివాదం చోటుచేసుకుంది. నాగవరప్పాడులోని కొంతమందికి మట్టి తరలించేందుకు ఇరిగేషన్ అధికారులు ఎలా పర్మిషన్ ఇచ్చారంటూ మాటూరుపేట, మాటూరు గ్రామ రైతులు, ప్రజలు ప్రశ్నించారు. ఈ విషయమై రూరల్ పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు వారితో మాట్లాడి వివాదాన్ని సద్దుమణిగించారు.

## గతంలోనూ ఈ చెరువు మట్టి తరలింపుపై వివాదం...

ఇదిలా ఉంటే ఇటీవల మాటూరుపేట చెరువులో మట్టి తరలింపుపై వివాదం నెలకొంది. నాగవరప్పాడు గ్రామానికి చెందిన కొంతమంది రైతుల భూములు మాటూరుపేట చెరువు పరిధిలో ఉన్నాయి. దీంతో ఆగ్రామానికి చెందిన రైతులు చెరువులోని మట్టిని పొలాలకు తోలుకునేందుకు రాగా మాటూరు, మాటూరుపేట రైతులు అడ్డుకోవడంతో తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. తమ చెరువు మట్టిని మీరు ఎలా తోలుకుంటారని ఆయా గ్రామాల రైతులు ఘర్షణకు దిగారు. నాగవరప్పాడుకు చెందిన రైతులు తమకు ఇరిగేషన్ అధికారులు పర్మిషన్



ఇచ్చారని చెప్పడంతో ఆయా గ్రామాల మధ్య తోపులాట జరిగింది. దీంతో సమాచారం తెలుసుకున్న ఇరిగేషన్ డీఈ సంఘటనాస్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడారు. సాక్షాత్తూ డీఈ ఎదుటే రైతులు తీవ్ర వాగ్వివాదానికి దిగారు. దీంతో చేసేదేమీ లేక డీఈ పర్మిషన్‌లను రద్దు చేస్తున్నామని ఎవరూ చెరువులో మట్టి తోలకాలు జరపొద్దంటూ ఆదేశించారు. కొన్నిరోజులపాటు ఈ వివాదానికి తెరపడినప్పటికీ, గురువారం, శుక్రవారాల్లో మళ్లీ మట్టి తరలింపు విషయమై వివాదం నెలకొంది.

## మట్టి తరలింపు వివాదంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు, వాహనదారులు..

ఇదిలా ఉంటే మాటూరుపేట చెరువులోని మట్టి తరలింపు వివాదంతో మర్లపాడు, నాగవరప్పాడు గ్రామాల నుంచి రాకపోకలు సాగించే ప్రజలు, వాహనదారులను మాటూరుపేట గ్రామస్తులు అడ్డుకున్నారు. చెరువు మట్టి వివాదం ఉంటే మీరు చూసుకోవాలని తమ వాహనాలను ఎందుకు అడ్డుకుంటున్నారని పలువురు వాహనదారులు ప్రశ్నించడంతో శుక్రవారం వివాదం నెలకొంది. ప్రభుత్వ ఆర్‌అండ్‌బీ రోడ్డుపై వెళ్తుంటే మా వాహనాలను ఎందుకు అడ్డుకుంటున్నారని ఆరెండు గ్రామాల ప్రజలు, వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. తాము సుదూర ప్రాంతాల్లో ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకునేవాళ్లమని గ్రామాల మధ్య ఏదైనా సమస్య ఉంటే మీరే తేల్చుకోవాలని వాహనదారులు పేర్కొంటున్నారు. దీంతో తాము తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నామని వాపోతున్నారు. చెరువు మట్టి సమస్యపై అధికారులు దృష్టిసారించి తమ రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

## రైతుల పేరుతో అక్రమార్కుల దందా...

కొంతమంది అక్రమార్కులు రైతుల పేరుతో చెరువుల్లోని మట్టిని తవ్వేస్తూ ఇతర ప్రాంతాల్లోని ఫ్లాట్లకు తరలిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. తమకు పర్మిషన్లు ఇవ్వకుండా ఇరిగేషన్ డీఈ అందినకాడికి ముడుపులు తీసుకొని కేవలం అక్రమార్కులకే పర్మిషన్లు ఇస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఆయా చెరువుల్లోని మట్టిని అక్రమార్కులు ఆంధ్రాలో పలు ప్రాంతాల్లోని ఇళ్ల ప్లాట్లు, వెంచర్లకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని రైతులు విమర్శిస్తున్నారు. తమకు ఇవ్వని పర్మిషన్లు అక్రమార్కులకు ఎలా ఇస్తున్నారంటూ ఇరిగేషన్ అధికారులను రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం వానాకాలసీజన్ సమీపిస్తుండటంతో చెరువు మట్టిని తమ పొలాల్లో దిగువ ఉన్న భాగాన్ని సరిచేసుకొని పంట పండించటానికి ఉపయోగపడుతుందని రైతులు తెలుపుతున్నారు. ప్రస్తుతం అడపాదడపా వర్షాలు కురుస్తుండటంతో తమ పొలాలకు మట్టి తోలుకునేందుకు పర్మిషన్లు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్ జిల్లా అధికారులు స్పందించి ఇరు గ్రామాల రైతులతో చర్చించి ఈ సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## పట్టభద్రులను గాలికొదిలేసిన పల్లా

## ఓటు అడిగే నైతిక హక్కు బిఆర్ఎస్‌కు లేదు

బోనకల్, మే 24, ప్రభాతవార్త

పట్టభద్రులను ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వరరెడ్డి గాలికొదిలేశాడని, బిఆర్ఎస్‌కు ఓటు అడిగే నైతిక హక్కు లేదని కలకోట సొసైటీ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామకోటేశ్వరరావు అన్నారు.

ప్రశ్నించే గొంతుక, నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి, కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసిగెలిపించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉన్న పట్టభద్రులను గుర్తించి ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త సైనికుడిలా పని చేసి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ఆయన కోరారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

## మండల వ్యవసాయ అధికారి సర్వసుద్ధి సరిత

బోనకల్, మే 24, ప్రభాతవార్త

మండల రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ అధికారి సర్వసుద్ధి సరిత అన్నారు. మండల పరిధిలోని బోనకల్, రావినూతల, రాయన్నపేట, కలకోట, చిరునోముల, రామాపురం, తూటికుంట్ల, నారాయణపురం, చిన్నబీరవల్లి, గ్రామాల్లో విత్తనాలు కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ప్రస్తుతం వానాకాలం పంటల సాగుకు అవసరమైన విత్తనాల కొనుగోలు విషయంలో రైతు సోదరులు సరైన అవగాహన కలిగి ఉండాలని, తద్వారా భవిష్యత్తులో జరిగే పంట నష్టాలకు తగిన పరిహారం పొందవచ్చని అన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. గ్రామాల్లో రాత్రికి రాత్రి వచ్చి విక్రయించే నకిలీ విక్రయదారుల నుండి ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదన్నారు. బిజి-3 పేరుతో చలామణి అవుతున్న హెచ్‌టి పత్తి విత్తనాలు జీఈఏసి అనుమతి లేనందును ఈ రకం వితనతనాలు కొనడం, అమ్మడం, సాగు చేయడం నేరమన్నారు. నిర్ణీత పార్మాట్‌లో ఉన్న రసీదు దుకాణదారుని అడ్రస్, పేరు, సీడ్ లైసెన్స్ నెంబర్,జిఎస్‌టి నెంబర్ మొదలైనవి ఉన్న రసీదును మాత్రమే అంగీకరించాలన్నారు. కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పని సరిగా తీసుకోవాలన్నారు.

రసీదుపై విత్తన కంపెనీ పేరు. విత్తన రకం పేరు, లాట్ నెంబర్, గడువు, తేదీ, డీలర్ సంతకం తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలన్నారు. గుడ్డ సంచులు మరియు పగిలిన ప్యాకెట్లు, డబ్బాలో ఉన్న విత్తనాలు కొనుగోలు చేయరాదన్నారు. గడువు దాటిన విత్తనాలు ఎట్టి పరిస్థితుల్లో కొనరాదన్నారు. కొనుగోలు చేసిన విత్తన ప్యాకెట్ సంచి డబ్బాలపై సీలు ఉందా లేదా సరి చూసుకోవాలన్నారు విత్తన ప్యాకెట్లుపై ముద్రించిన సమాచారాన్ని బిల్లులో ఉన్న వివరాలతో సరి చూసుకోవాలన్నారు. బిటి కాటన్ విత్తన ప్యాకెట్లపై జీఈఏసి అప్రూవల్ నెంబర్ తేదీ, సదరన్ జోన్ అనగా తెలంగాణలో సాగు చేయుటకు అనువు అయినదో కాదో విత్తన ప్యాకెట్‌పై ఉన్న సమాచారంతో సరి చూసుకోవాలన్నారు. విత్తన ప్యాకెట్లు, బిల్లులు పంట కాలం పూర్తి అయ్యే వరకుభద్రంగా దాచుకోవడం ద్వారా జన్యు స్వచ్ఛత లోపాల వల్ల లేదా మెలక శాతం తక్కువైనపుడు తగిన పరిహారం కోరే హక్కు రైతుకు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు ఎర్రగుంట సాధన, దారగాని కళ్యాణి, మరీదు త్రివేణి, బద్దల కార్తీక్, మురికిపూడి తేజ, నాగినేని నాగసాయి, సంబంధిత కార్యదర్శులు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.


## తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ సిపిఐ ప్రచారం



బోనకల్, మే 24, ప్రభాతవార్త

ఈనెల 27న జరిగే ఖమ్మం, వరంగల్, నల్గొండ నియోజకవర్గ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో సిపిఐ, సిపిఎం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్‌మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ విజయాన్ని కాంక్షిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జక్కుల రామారావు మాట్లాడుతూ తెలంగాణ కేసిఆర్ నియంత పాలనను గద్దెదించే వరకు కేసులకు, జైళ్లకు భయపడకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి కొట్లాడిన వ్యక్తి తీన్మార్ మల్లన్న అని అన్నారు. పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు మల్లన్నకు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, బోళ్ల ప్రసాద్‌రావు, సాగర్, గిరి తదితరులు పాల్గొన్నారు.

# పది సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి: అదనపు కలెక్టర్ వేణుగోపాల్



కొత్తగూడెం కలెక్టరేట్, ప్రభాతవార్త: పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతు జూన్3 నుంచి 13 వరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు పదవతరగతి సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయన్నారు. జిల్లావ్యాప్తంగా పరీక్షలకు 1612మంది విద్యార్థులు హాజరవుతున్నారన్నారు. పరీక్షా నిర్వహణకు చీఫ్‌సూపరింటెండెంట్ అధికారులు 6, డిపార్టుమెంటల్ అధికారులు 6, ఇన్విజిలేటర్లు 83, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు 2 నియమించామన్నారు. విద్యార్థులకు పలు సూచనలు చేస్తు పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు ముందుగానే చేరుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్‌ను అమలులో ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాల్లో మౌళిక సదుపాయాలను కల్పించాలన్నారు. పరీక్షల సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ రవీంద్రనాథ్, విద్యాశాఖ జిల్లా అధికారి వెంకటేశ్వరాచారి, వైద్యశాఖ జిల్లా అధికారి శిరీష తదితరులు పాల్గొన్నారు.

– పది సప్లిమెంటరీ విద్యార్థుల సందేహాల నివృత్తికి ఏసీజీఈ ఎస్.మాధవరావు 8919 279 238, సెక్షన్ క్లర్క్ టీజేఎస్ ప్రసాద్ 9701 842 606, కె.నవీన్ 9705 547 915లను ఫోన్‌నంబర్లలో సంప్రదించాలన్నారు.

# అశోక్ సార్‌కు బీఎస్పీ మద్దతు: కామేష్



కొత్తగూడెం, మే 24 - ప్రభాతవార్త: ఈ నెల 27వ తేదీన జరగనున్న ఖమ్మం, వరంగల్, నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న అశోక ఆన్‌లైన్ అకాడమీ, అశోక్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు లక్షలాది మంది నిరుద్యోగ విద్యార్థుల సమస్యల పరిష్కారానికై పాలకవర్గాన్ని ప్రశ్నించే గొంతుక అశోక్ సార్‌కు బీఎస్పీ పూర్తి మద్దతు తెలియజేస్తుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత నాలుగు సంవత్సరాలుగా అశోక్ అకాడమీ ద్వారా ప్రతీ ఒక్క గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులకు కేవలం ఒక్క రూపాయికే విద్యను అందించారని, 2 లక్షల మంది విద్యార్థులక ఉచితంగా తెలంగాణ చరిత్రను బోధించిన వ్యక్తి అని అన్నారు.పట్టభద్రులందరూ అశోక్ సార్‌ను గెలిపించాలని కోరారు. మారేపల్లి సుభాష్, మహ్మద్ గౌస్, రవిచంద్ర, బోయ వెంకట్, గుగులోత్ ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

## మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి



కొత్తగూడెం, మే 24 - ప్రభాతవార్త: ప్రజలపక్షాన తన గళం విప్పుతు ప్రజా వ్యతిరేక పాలకులను నిలదీస్తున్న తీన్మార్ మల్లన్న శాసనమండలిలో అడుగుపెట్టేందుకు అన్ని విధాలా అర్హుడని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉమ్మడి పట్టభద్రుల నియోజకవర్గం నుంచి విస్తృతంగా బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని శుక్రవారం సీపీఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో హెడ్డాఫీస్ ఎదుట ఉద్యోగులను కలిసి ప్రచారం చేశారు. సింగరేణి ప్రధాన కార్యాలయం, ప్రధాన ఆస్పత్రి, ప్రైవేట్‌బ్యాంకులు, పట్టభద్రులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సలిగంటి శ్రీనివాస్, నాగ సీతారాములు, కోనేరు సత్యనారాయణ, వట్టికొండ మల్లికార్జున్‌రావు, వీరస్వామి, కంచర్ల జమలయ్య, కోటిరెడ్డి, మునిగడప వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# మండలంలో జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి పర్యటన



చుంచుపల్లి, మే 24 - ప్రభాతవార్త: ప్రభుత్వం ఆదేశాల మేరకు పంచాయతీల్లో ఉన్న అసెట్స్ క్రీడా ప్రాంగణం, డంపింగ్ షెడ్, క్రిమిటోరియం, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలను తనిఖీ చేసి నివేదికలు సమర్పించి ఆన్‌లైన్ చేయాలి. ఇందులో భాగంగా జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి శుక్రవారం చుంచుపల్లి మండలంలోని బాబూక్యాంప్, గౌతంపూర్ పంచాయతీల్లో పర్యటించారు. శ్మశానవాటిక, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు, నర్సరీలను పరిశీలించి తనిఖీ చేశారు. పల్లె ప్రకృతి వనాలు ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉండి పాదులు తీసి మొక్కలు ఏపుగా పెరిగి వనం ఆహ్లాదకరంగా కల్పించే లాగా ఉండాలని అన్నారు. క్రిమిటోరియాలలో మరుగుదొడ్లు, మూత్రశాలలు, స్నానం గదులు, మిగతా రూములను కూడా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. డంపింగ్ యార్డులలో తడి, పొడి చెత్త వేరు చేయాలని అన్నారు. ఆయన వెంట మండల పంచాయతీ అధికారి గుంటరి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు జ్యోతి, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, సంజీవరెడ్డి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి గెలుపు కోసం ప్రచారం



జూలూరుపాడు, మే 24 - ప్రభాతవార్త: ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డి గెలుపు కోసం హన్మకొండ బీజేపీ మాజీ ఎమ్మెల్యే మారుతినేని ధర్మారావు ప్రచారం చేశారు. జూలూరుపాడు తహసీల్దార్ కార్యాలయంలో, ఎంపీడీవో, ఈజీఎస్ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ప్రేమేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీని, బీఆర్‌ఎస్‌ని, కమ్యూనిస్టు పార్టీలను ప్రజలు నమ్మే రోజులు పోయాయని,ఇప్పుడు దేశం మొత్తం కూడా బీజేపీ ప్రభుత్వం మోడీ కావాలని కోరుకుంటోందని అన్నారు. గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలుకూరి రమేష్, రమేష్, శ్యాం రాథోడ్, కొవ్వూరు నాగేశ్వరరావు, నున్నా రమేష్, మాదినేని సతీష్, సిరిపురపు ప్రసాద్, భూక్యా రమేష్, సాయి, పుల్లారావు, వెంకటేశ్వర్లు, వందనపు సుబ్బు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# రాజకీయ బల్క్ ఎస్ఎంఎస్‌లపై ఆంక్షలు: కలెక్టర్ ప్రియాంక ఆల

కొత్తగూడెం కలెక్టరేట్, మే24 - ప్రభాతవార్త: కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఖమ్మం – వరంగల్ – నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నిక పోలింగ్ ముగిసే సమయానికి 48గంటల ముందు నుంచే పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలకు సంబంధించి బల్క్ ఎస్ఎంఎస్‌లపై ఆంక్షలను విధిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చట్టరీత్యా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, మొబైల్ సర్వీస్ ప్రొవైడర్లు నిబంధనలను దృష్టిలో ఉంచుకొని ఈనెల 25సాయంత్రం 4గంటల నుంచి 27 సాయంత్రం 4గంటల వరకు ఎస్ఎంఎస్‌లను బల్క్‌గా పంపించడానికి అనుమతిలేదన్నారు.

# ఎమ్మెల్సీ ఓటింగ్ విధానాన్ని అవగాహన చేసుకోవాలి: కలెక్టర్ ప్రియాంక ఆల

కొత్తగూడెం కలెక్టరేట్, మే24 - ప్రభాతవార్త: ఖమ్మం – వరంగల్ – నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నికలో ఓటింగ్ విధానంపై అవగాహనను కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. ఎమ్మెల్సీ ప్రాధాన్యత ఓటింగ్ విధానంపై శుక్రవారం కలెక్టర్ ప్రకటనను విడుదల చేశారు. పట్టభద్ర ఓటర్లు బ్యాలెట్ పేపర్‌పై పోలింగ్ కేంద్రంలో ఇచ్చే వాయిలెట్ స్కెచ్‌పెన్‌ను మాత్రమే వినియోగించి ఎంచుకున్న అభ్యర్థుల ఎదురుగా ఆంగ్ల సంఖ్యలు (1,2,3,4,5..)ను క్రమపద్ధతిలో వేయాల్సి ఉంటుందన్నారు. బ్యాలెట్ పేపర్‌లో మొదటి ప్రాధాన్యతను ఇచ్చే అభ్యర్థి కాలమ్ ఎదురుగా 1 అని, రెండో ప్రాధాన్యతను ఇచ్చే అభ్యర్థికి ఎదురుగా 2 అని సంఖ్యలను వేయాల్సి ఉంటుందన్నారు. ఇలా అభ్యర్థులందరికి సంఖ్యలను వేయవచ్చని అయితే ఒకరికి ఇచ్చిన ప్రాధాన్యత సంఖ్యను మరొకరికి ఇవ్వొద్దని, ఒకే అభ్యర్థికి రెండు ప్రాధాన్యత నంబర్లను కూడా ఇవ్వొద్దన్నారు. ఇలా చేస్తే ఓటును పరిగణలోకి తీసుకోబడదన్నారు. సంఖ్యలను తప్ప ఇతర గుర్తులు, పదాల్లో రాయడం వంటివి వేసిన ఓటు పరిగణలోకి తీసుకోబడదని తెలిపారు.



# కేవీకే ఆధ్వర్యంలో విత్తనమేళ 2024



కొత్తగూడెం, మే 24 - ప్రభాతవార్త: కృషి విజ్ఞాన కేంద్రం త్రీఇంక్లైన్ ఆధ్వర్యంలో విత్తనమేళ 2024 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రైతులకు వివిధ రకాల విత్తనాలపై (స్వల్ప కాలిక, దీర్ఘకాలిక) రకాలపై అవగాహన కల్పించడం జరిగిందని కేవీకే కో ఆర్డినేటర్ డాక్టర్ వి.లక్ష్మీనారాయణమ్మ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అందుబాటులో ఉన్న వరి, మొక్కజొన్న, అపరాల విత్తనాలు సమాచారాన్ని తెలియజేయడంతో పాటు కృషి విజ్ఞాన కేంద్రం కొత్తగూడెంలో విత్తనోత్పత్తి చేసిన వరంగల్‌రకం వరి రకాన్ని అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఉద్యానశాస్త్రవేత్త బి.శివ రైతులకు ఖరీఫ్ కాలానికి వివిధ పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహనను కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల రైతు సోదరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

**- బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్**

*కొత్తగూడెం, మే 24 - (ప్రభాతవార్త):*



పట్టభద్రుల సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ అన్నారు. శనివారం ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్‌లో జరగనున్న పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని కోరారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎన్నిక సందర్భంగా కొత్తగూడెం పట్టణంలో జరిగే పట్టభద్రుల సమ్మేళనానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకుడు, మాజీ మంత్రి ఈటెల రాజేందర్ వస్తున్న సందర్భంగా పెద్ద ఎత్తున పట్టబద్రులు, పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొని సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

**- బీజేపీ జాతీయ నాయకుడు పొంగులేటి సుధాకర్‌రెడ్డి**



*కొత్తగూడెం, మే 24 - (ప్రభాతవార్త):*

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ జాతీయ నాయకుడు పొంగులేటి సుధాకర్‌రెడ్డి అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ప్రజలను నమ్మించి మోసం చేశాయని ఇప్పటికే ప్రజలు గుర్తించారని అన్నారు. అందుకే దేశం మొత్తం మోడీ పాలన వైపు చూస్తోందని, మరలా మోడీ పాలన రాబోతుందని అన్నారు. స్కాంలు, బెయిలు, జైలు రాజకీయాలు చేసే కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు రంగాకిరణ్, రమేష్, రామలింగేశ్వరరావు, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించండి



*కొత్తగూడెం అర్బన్, మే 24 - (ప్రభాతవార్త):*

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రంగాకిరణ్ కోరారు. శుక్రవారం కొత్తగూడెంలోని డాక్టర్ నాగరాజు ఆస్పత్రిలో మేధావులు, పట్టభద్రులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి మాట్లాడారు. బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ నాయకుడు పొంగులేటి సుధాకర్‌రెడ్డి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల సమ్మేళనానికి తరలి రావాలి

*పాల్వంచ, మే 24 - (ప్రభాతవార్త):*



కొత్తగూడెం క్లబ్‌లో శనివారం జరిగే పట్టభద్రుల సమ్మేళనానికి పాల్వంచ పట్టణ, మండలంలోని పట్టభద్రులు, బీజేపీ నాయకులు అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జాతీయ నాయకుడు, మాజీ మంత్రి ఈటెల రాజేందర్ పాల్గొననున్నారని, అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## స్నేహితుడి కుటుంబానికి తోటి స్నేహితుల ఆర్థికసాయం



*జూలూరుపాడు, మే 24 - (ప్రభాతవార్త):*

మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన గార్లపాటి నరసింహారావు గత కొద్ది నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకొని 2003 వదో తరగతి బ్యాచ్‌కు చెందిన తోటి విద్యార్థులు కుటుంబ సభ్యులకు చేయూతనివ్వాలని ఉద్దేశంతో శుక్రవారం రూ.25 వేలు నగదును అందించారు. ఈ కార్యక్రమంలో నరేష్, నాగరాజు, పిన్నుల నరేష్, ఉసికాల భాస్కర్‌రావు, నాగేశ్వరరావు, కాశిమళ్ల సురేష్, ఆనందరావు, పద్దం నరేష్, జగదీస్, హనుమంతరావు, రాయపాటి సతీష్, దుద్దుకూరి సురేష్, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## నేటితరం కమ్యూనిస్టులకు గిరిప్రసాద్ ఆదర్శం



*కొత్తగూడెం టౌన్, మే 24 - (ప్రభాతవార్త):*

కార్మిక, కర్షక, పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన నల్లమల గిరిప్రసాద్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని, భూ పోరాటాలకు నాయకత్వం వహించి లక్షలాది ఎకరాలను పేదలకు పంచిన ఘనత గిరిప్రసాద్‌కు దక్కుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శిసాబీర్‌పాషా అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, సీపీఐ మాజీ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు నల్లమల గిరిప్రసాద్ 27వ వర్ధంతి శుక్రవారం శేషగిరి భవన్‌లో ఘనంగా నిర్వహించారు. తొలుత గిరిప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వట్టికొండ మల్లికార్జున్‌రావు, వీరస్వామి, కంచర్ల జమలయ్య, జక్కుల రాములు, భూక్యా శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, ఎస్‌కే ఫహీం, ఖయ్యూం, సందెబోయిన శ్రీనివాస్, లింగేష్, పున్నంసింగ్, రవికిరణ్‌లు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

*శాలిగౌరారం (ప్రభాతవార్త):*

నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రులు ఎన్నికల్లో భాగంగా గురువారం శాలిగౌరారం మండల కేంద్రంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శాలిగౌరారం మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత నాదేనని అన్నారు. ఎన్నికల కోడ్ ఉంది కానీ మండలాన్ని అభివృద్ధి బాటలు నడిపిస్తానని, ఇటుకులపాడు రోడ్డును పూర్తి చేస్తానని తెలిపారు. ప్రతి కార్యకర్తను కాపాడుకుంటానని కేసీఆర్‌పై పోరాటం చేసిన ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నకు అండగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అన్నేబోయిన సుధాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టండి

*భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):*

ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఓటు వేసి కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కోరారు. శుక్రవారం మోత్కూర్ ఆర్యవైశ్య భవన్‌లో జరిగిన మండల ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మంచి ఆదరణ చూపారని, అలాగనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌కు అధిక మెజారిటీ ఇచ్చి గెలిపించాలని ఆయన కోరారు. నిరుద్యోగుల పండగ కాంగ్రెస్ పార్టీ ఉంటుందని మంచి మెజార్టీ ఇచ్చి తీన్మార్ మల్లన్న గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ పేలపూడి వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు అవిశెట్టి అవిలిమలు, గుండాగోని రామచంద్ర గౌడ్, డాక్టర్ జి.లక్ష్మీ నర్సింహారెడ్డి, అంతటి నరసయ్య, అన్నపు పద్మ, ముద్దం జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## రాకేష్‌రెడ్డిని గెలిపించాలని మాజీ మంత్రి వనమా ప్రచారం





*పాల్వంచ, మే 24 - (ప్రభాతవార్త):*

ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తునన ఏనుగుల రాకేష్‌రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు కోరారు. పాల్వంచలోని కో ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి కనకేష్ పటేల్ ఆధ్వర్యంలో ఎంఎల్‌సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రి, తహసీల్దార్ కార్యాలయం, మున్సి పల్ కార్యాలయాల్లో పట్టభద్రులను కలుసుకొని ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, కిలారు నాగేశ్వర్‌రావు, మంతపురి రాజుగౌడ్, రమణమూర్తి నాయుడు, కాల్వ ప్రకాష్‌రావు, దాసరి నాగేశ్వరరావు, కొత్వాల సత్యనారాయణ, బత్తుల మధుచంద్, రేగడి మధు, నంబూరి శ్రీను, హర్షవర్ధన్‌లు పాల్గొన్నారు.

## పేదలకు ఆపద్బాంధవుడు తీన్మార్ మల్లన్న: కొత్వాల



*పాల్వంచ టౌన్, మే 24 - (ప్రభాతవార్త):*

ఆపదలో ఉన్న పేద ప్రజల ఆపద్బాంధవుడు తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లాకాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్వాల స్వగ్రామమైన పాత పాల్వంచలో శుక్రవారం ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కొండం వెంకన్నగౌడ్, రెహమాన్, ఎండీ ఖాజామియా, ఎస్‌కే కరీం, వజ్జల రాము, కందుకూరి లక్ష్మణ్, నవీన్,కాపర్తి వెంకటాచారి, శిరసాని రాము, గోపాల్, రాజేష్, సంపత్‌లు పాల్గొన్నారు.

## మల్లన్నకు ఓట్లు వేయాలని ప్రచారం



*పాల్వంచ టౌన్, మే 24 - (ప్రభాతవార్త):*

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు ఓట్లు వేసి గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. నవభారత్ కర్మాగారం గేటు వద్ద గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, పెంకి శ్రీను, కొమర్రాజు విజయ్, ఎన్ఎస్‌యూఐ భార్గవ్, రాంబాబు, మల్లన్న టీం కో ఆర్డినేటర్ మహేష్ పాల్గొన్నారు.

# పెద్దపల్లి - మణుగూరు రైల్వే లైన్‌కు... గ్రీన్ సిగ్నల్




**భూసేకరణ చేపట్టాలని రైల్వేశాఖ నోటిఫికేషన్ జారీ**

**నాలుగు జిల్లాలను కలుపుతూ 207 కిలో మీటర్ల రైల్వే లైన్**

**కొత్తగూడెం, మే 23 - ప్రభాతవార్త:**

పెద్దపల్లి - మణుగూరు రైల్వేలైన్ మార్గానికి గ్రీన్ స్నిగల్ ఇసూనత కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఈ నెల 21వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేసింది. కొత్తగా ఏర్పాటయ్యే రైల్వేలైన్ పెద్దపల్లి, ములుగు, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల మీదుగా పోతుందని రైల్వేశాఖ ఆ నోటిఫికేషన్ పేర్కొంది. దీనిద్వారా ఈ జిల్లాలకు రైలే ప్రయాణం అందుబాటులోకి రానుంది. ఇప్పటికే పెద్దపల్లి రైల్వే స్టేషన్ జంక్షన్‌గా కొనసాగుతుండగా, దీని మీదుగా కాజీపేట, మహారాష్ట్ర, నిజామాబాద్, కరీంనగర్ వైపు రైళ్ల రద్దీ ఉంది. ఈ క్రమంలో పెద్దపల్లి జంక్షన్‌కు బైపాస్ లైన్ ఏర్పాటు చేయాలని రైల్వేశాఖ నిర్ణయించి పనులు ప్రారంభించింది.




**- సింగరేణి బెల్టును కలుపుతూ...**

పెద్దపల్లి - మణుగూరు రైల్వేలైన్ 207 కిలో మీటర్ల పరిధిలో సింగరేణి కోల్‌బెల్టులను కలుపుతూ పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో రైల్వేలైన్ నిర్మాణం కానుంది. ఇప్పటికే నాలుగు జిల్లాల్లో ప్రధాన రైల్వే స్టేషన్లను కూడా గుర్తించినట్లు తెలిసింది. ఈ లైన్ నిర్మాణం పూర్తి అయితే ములుగు జిల్లాల్లోని మేడారం సమ్మక్క సారలమ్మ దేవతలను సందర్శించడం సులువవుతుంది. ప్రస్తుతం మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాలకు చెందిన ప్రయాణీకులు భద్రాద్రి కొత్తగూడెం పోవాలంటే కాజిపేట మీదుగా తిరిగిపోవాల్సి వస్తోంది. కొత్త రైల్వేలైన్ పూర్తి అయితే పెద్దపల్లి నుంచి నేరుగా ములుగు, భూపాలపల్లి మీదుగా కొత్తగూడెం వెళ్లొ చ్చు. ఈ క్రమంలో వందల కిలోమీటర్ల దూరం తగ్గిపోనుంది. దీంతోపాటు ఈ జిల్లాల్లో పారి శ్రామిక అభివృద్ధి వేగవంతం కానుంది. కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఆదేశానుసారం ఆయా జిల్లాల కలెక్టర్లు తొందరలోనే భూసేకరణ పనులు మొదలు పెట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం.

**- 1999లోనే సర్వే...**

పెద్దపల్లి నుంచి మణుగూరు వరకు రైల్వేలైన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించి 1999లోనే సర్వే కూడా చేయించారు. కానీ పలు కారణాల వల్ల ఆ పనులు ముందుకు సాగలేదు. 2023 అసెంబ్లీ ఎన్నికల టైంలో కాంగ్రెస్ పార్టీ ఈ రైల్వే లైన్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చింది. అనం తరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో ఈ లైన్ విషయంపై కేంద్రం దృష్టికి తీసుకుపోయి ఒప్పించారు. ఈ నేపథ్యంలోనే రైల్వే శాఖ పెద్దపల్లి, మణు గూరు రైల్వే లైన్ నిర్మాణానికి భూ సేకర ణ చేయాలని రైల్వే మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# ఫుడ్ సెక్యూరిటీ కార్డులకు.. మంగళం

**డిజైన్ సమగ్రంగా మారిపోనున్నది**

**నాడు కెసిఆర్..నేడు రేవంత్**

**ప్రభుత్వం మారిన ప్రతీసారీ వింత ప్రయోగాలు**

**అర్హతలేని బోగస్ కుటుంబాల ఏరివేతకు రంగం సిద్ధం**

**పాన్-ఆధార్ లింక్‌తో కొత్త విధానం**

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

**తెలంగాణా రాష్ట్రం రేషన్ కార్డుల రూపకల్పనకు ప్రయోగశాలగా తయారైనట్లు సూచనలు కనిపిస్తున్నాయి. 2014లో ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకున్నాక ఏర్పడ్డ తొలి కెసిఆర్ సర్కార్.,అంతకుముందు దశాబ్దాలుగా అమలులో ఉన్న రేషన్ కార్డుల డిజైన్‌ని.,ఆమాటొకొస్తే స్వరూపాన్నే మార్చేసి, "ఫుడ్‌సెక్యూరిటీ కార్డు" ల పేరుతో శ్రీకారం చుట్టారు. ఇప్పుడు కాంగ్రెస్ వంతు వచ్చింది. తాముకూడా ఏదోఒకటి చేసి తమ ముద్రని కూడా ప్రదర్శించాలి కదా. అందుకని అసలా ఆహార భద్రతా కార్డులను పూర్తిగా తొలగించి, కొంగొత్త డిజైన్‌ని అందుబాటులోకి తెచ్చేందుకు కసరత్తు జరుగుతున్నట్లు సర్కార్ తాజా పరోక్ష ప్రకటనలే హింటిస్తున్నాయి. అంటే ఒకరకంగా సమగ్ర పక్షాళణ జరుగబోతున్నదన్నమాట. ఈ పర్యవసానాలపై ప్రజల్లో ఆసక్తికర చర్చ జరుగుతున్నది. ఒకవేళ ఇదే ఖాయమైతే తద్వారా సమాజానికి మేలుకూడా తథ్యమంటున్నారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదటినుంచీ మొదలయితే కనుక, ముఖ్యంగా అనర్హులనేకమంది సహజంగా తొలగిపోతారు. అదెలాగో పరిశీలిద్దాం.**

**తెలంగాణాలో 88 లక్షల రేషన్ కార్డులు**

టిఆర్ఎస్ సర్కార్ రాష్ట్రాన్ని పాలించడం మొదలెట్టాక రాష్ట్రంలో మొత్తం 88లక్షల ఫుడ్‌సెక్యూరిటీ కార్డులు (అవే రేషన్ కార్డులు) జారీ అయ్యాయి. 2014 కి ముందున్న డిజైన్‌ని పూర్తిగా తీసేసి, కొత్త విధానాన్ని తీసుకొచ్చారు. ఐతే ఈ 88లక్షల్లో చాలా భాగం అర్హతలేని కుటుంబాలు కూడా దూరినమాట యదార్థం. ఏటా ఆదాయప్పన్ను కడుతున్నవారు, అపర కోటీశ్వరులూ, బడా భూస్వాములు, ఇలా ఎందరో వీటిని పొంది అనుభవిస్తున్నారు. బియ్యం-పంచదార వంటి వాటికి కక్కుర్తి పడికాదుగానీ, ఏదైనా వైద్య అవసరాలకు ఉపయోగపడుతుందేమోనని ఈ శ్రీమంతులంతా కడు పేదవాడి నోటికాడి కూడుకి అడ్డుపడ్డారు. వాస్తవానికి ఫుడ్‌సెక్యూరిటీ కార్డు కేవలం పేదల రేషన్ కోసమేనని, ఇది ఆరోగ్యశ్రీకి వాడుకోరాదని కెసిఆర్ సర్కార్ చాలా స్పష్టంగా చెప్పినా, వీళ్ళంతా పేదోడి ప్రయోజనాల్లో తిష్ఠ వేశారు. "కక్కుర్తి" పడలేదని మాటవరసకి అన్నాకూడా, చాలా ధనవంతుల కుటుంబాలు రేషన్ బియ్యాన్ని తెచ్చుకుని అధికధరలకు అమ్ముకుంటున్న దుష్టాంతాలు కూడా అక్కడక్కడ కనిపిస్తున్నాయి. ఇంకో ముఖ్య అంశం ఏమంటే రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక, కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగదారులకు ఉచితమనేది ఉన్నది కదా. ఈ పథకాన్ని ముందువరసలో నిలబడి వాడుకున్నది ఈ అనర్హ కుటుంబాలే. అలానే తత్తిమా సంక్షేమ పథకాలన్నీ పొందుతున్నారు. దీనివల్ల పేదలు తమ వాటాని సహజంగానే కోల్పోయారు.

**బోగస్ కార్డుల ఏరివేతే లక్ష్యం**

కాంగ్రెస్ ప్రకటించిన మ్యానిఫెస్టో అమలుకి ఆర్థిక వెసులుబాటు దక్కాలంటే.,ముందు బోగస్ కార్డులను ఏరివేయాలనేది ఉద్దేశ్యంగా ఉన్నట్లు తెలుస్తున్నది. ఎందుకంటే తెల్లకార్డు ఉన్నవారికి మాత్రమే ఆ పథకాలన్నీ ఇవ్వాలనేది ఏ ప్రభుత్వంలోనైనా బేసిక్ థియరీ. ఈవైపుగా రేవంత్ సర్కార్ వేగంగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తున్నది. నిరుపేదలకు అందాల్సిన ప్రయోజనాలన్నీ, ఈ శ్రీమంతులు కూడా దొడ్డిదారిన కాజేయడం నిజంగా అమానుషమే. అందుకనే ప్రక్షాళణ అనివార్యమంటున్నారు. ప్రస్తుతమున్న ఫుడ్‌సెక్యూరిటీ కార్డులను అలానే ఉంచి, బోగస్ కుటుంబాలను ఏరివేద్దామనే ముందుగా అనుకున్నారట. ఐతే మళ్ళీ వ్యవస్థల్ని మేనేజ్‌చేసే సావకాశాలు ఉండనే ఉంటాయి కాబట్టి, ఈ గొడవంతా ఎందుకు.,నోట్ల రద్దుమాదిరి అసలు మొత్తంగానే పాత కార్డుల డిజైనే మార్చేస్తే పోలా., అనుకున్నారట. నిజంగా ఇదే సాకారమైతే మొదటినుంచీ కథ మొదలవుతుంది. ఆధార్-పాన్ కార్డుల అనుసంధానంతో మంజూరు ఇస్తే ఏ దొంగలెవరో, పెత్తందారులెవరో ఇట్టే తెలిపోతుంది. ఐతే ఇక్కడో చిన్న సమస్యకూడా ఉంది. కార్పెంటర్లు, ఇతరత్రా చిన్నచిన్న చేతివృత్తులు చేసుకుని జీవించే చాలామంది పేదలు, బ్యాంకు రుణాల కోసం ఇన్‌కాంట్యాక్స్ రిటర్న్ చేయించుకుంటున్నారు. వాస్తవానికి వీరంతా కూడా రేషన్ కార్డులకు అర్హత కలవారే. ఈ పరిస్థితుల్లో వీరంతాకూడా అనర్హులైపోతారు. తప్పదు మరి కొన్ని కావాలంటే కొన్ని వదులుకోవాల్సిందే కదా.




## పద్మావతి ఖనిని సందర్శించిన ఆస్ట్రేలియా బృందం



**రుద్రంపూర్, మే 24 - ప్రభాతవార్త:**

సింగరేణి కొత్తగూడెం ఏరియా పద్మావతి ఖనిని ఆస్ట్రేలియా ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కమిషనర్ డెనిస్ ఈటెన్, తన మిత్రబృందం శుక్రవారం సందర్శించారు. ఏరియాజీఎం శాలెంరాజు వారికి స్వాగతం పలికారు. సింగరేణి సంస్థలో రానున్న సంవత్సరాల్లో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు అధునాతన సాంకేతిక మైనింగ్ పరిజ్ఞానం వినియోగించడంలో షభాగంగా వారు ఈ సందర్శన చేశారు. పద్మావతి ఖనిలోని కంటిన్యూయస్ మైనర్, షావెల్‌ను సందర్శించారు. వారి వెంట సింగరేణి పీవీకే 5 ఏజెంట్ రవీందర్, గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, ఆస్ట్రేలియా ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ డైరెక్టర్‌లు రామకృష్ణ దస్త్రాల, మనీష్‌భట్టి పాల్గొన్నారు.

## సింగరేణి డైరెక్టర్లతో ఆస్ట్రేలియా కంపెనీ ప్రతినిధి భేటి



**కొత్తగూడెం, మే 24 - ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థ రానున్న ఐదేళ్లలో వంద మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్య సాధనకు అవసరమైన ఆధునిక మైనింగ్ టెక్నాలజీ, శాస్త్ర సాంకేతిక విషయాల్లో సహకారం అందించే విషయంలో ఆస్ట్రేలియా దేశ ట్రేడ్ అండ్ ఇన్వెస్టిమెంట్ కమిషనర్ డెనిస్ ఈటెన్‌తో సింగరేణి డైరెక్టర్లు భేటి అయ్యారు. సంస్థ డైరెక్టర్ (పా) ఎన్‌వీకే శ్రీనివాస్, డైరెక్టర్ (పీపీ) వెంకటేశ్వరరెడ్డి, డైరెక్టర్ (ఈఅండ్ఎం) సత్యనారాయణరావులు శుక్రవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో సమావేశం అయ్యారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేని సంస్థ ఆవిర్భావం, ఏరియాల వారీగా ఉన్న ఉపరితల, భూగర్భ గనుల గురించి, ప్రస్తుతం సింగరేణిలో ఉపయోగిస్తున్న సాంకేతికత, ఈ ఏడాది సాధించిన రికార్డు ఉతనపత్తి, రవాణా, టర్నోవర్, సంస్థ వృద్దిరేటును వివరించారు. అనంతరం ఆస్ట్రేలియా కమిషనర్ డెనిస్ ఈటెన్ మాట్లాడుతూ... ఆస్ట్రేలియా దేశంలో బొగ్గు రంగంలో అమలతువున్న సాంకేతికను వ్యాపార అవకాశాలను తెలుసుకోవడానికి, మైనింగ్ రక్షణ సాంకేతిక విషయాల్లో పరిజ్ఞానాన్ని పరస్పరం సహాయం అందించుకోవడానికి ఆస్ట్రేలియాలో పర్యటించాలని ఆహ్వానించారు. ఈ సమావేశంలో ఆస్ట్రేలియా కంపెనీ డైరెక్టర్లు, సింగరేణి అధికారులు జీఎం ఎస్‌డీఎం సుభాని, జీఎం రవికుమార్, జీఎం సేఫ్టీ గురవయ్య, జీఎం సుబ్బారావు, జీఎం సోలార్ జానకీరాం, జీఎం ట్రాన్స్‌పోర్టు జగన్‌మోహన్, జీఎం డీవీఎస్ సూర్యనారాయణరాజు, ఏరియా జీఎం శాలెంరాజు పాల్గొన్నారు.


# ఆరోగ్యశ్రీ సేవలకు బ్రేక్!

**రేపు నెట్‌వర్క్ ఆస్పత్రుల అత్యవసర సమావేశం**

**జిల్లాకు బకాయిపడిన రూ.20కోట్లు చెల్లించాలని డిమాండ్**

**ఖమ్మం ప్రభాతవార్త:**

ప్రభుత్వానికిఅత్యంత ప్రతిష్టాత్మకమైన ఆరోగ్యశ్రీ సేవలకు బ్రేక్ పడనుంది. లక్షలాది మంది బాధితులు ఈ సేవలను సద్వినియోగం చేసుకొని క్షేమంగా ఇండ్లకు వెళ్లారు. రోజువారీగా వందలాది మంది ఆరోగ్యశ్రీ సేవలను వినియోగించుకుంటున్నారు. అటువంటి ఆరోగ్యశ్రీ సేవలకు గడ్డుపరిస్థితి తలెత్తాయి. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.1000కోట్లు మేర ప్రభుత్వం నెట్ వర్క్ ఆస్పత్రులకు డబ్బులు చెల్లించాల్సి ఉంది. ఖమ్మం జిల్లాలో ఆయా నెట్‌వర్క్ ఆస్పత్రులకు దాదాపు రూ.20కోట్ల మేర బకాయి విడుదల కావాల్సి ఉంది.ఈ సొమ్ము గత 11నెలలుగా పెండింగ్‌లో ఉండి మొండి బకాయిలుగా పేరుకుపోయాయి. సొంత ఖర్చులతో, అద్దె భవనాలు చెల్లిస్తూ వైద్య సిబ్బందికి వేతనాలు ఇస్తూ కరెంట్ బిల్లులు కడుతూ మోయలేని భారాన్ని నెట్‌వర్క్ ఆస్పత్రులు కొనసాగిస్తున్నాయి. ఇకపై తమ వల్ల కాదంటూ నెట్‌వర్క్ ఆస్పత్రులు ఆందోళన బాట పట్టారు. రేపు ఖమ్మంలో అత్యవసర సమావేశం నిర్వహించేందుకు డాక్టర్లు సన్నద్ధమైనట్లు తెలుస్తోంది.ఈ సమావేశంలో ఆరోగ్యశ్రీ సేవల నిలుపుదలకై నిర్ణయం తీసుకుంటే వేలాది మంది రోగుల ప్రాణాలకే ప్రమాదం ఏర్పడే అవకాశాలు కూడా లేకపోలేదు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం కొంత సొమ్ము చెల్లించి ఆరోగ్య సేవలు కొనసాగించేందుకు వెసులుబాటు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. నిన్నటి వరకు పార్లమెంట్ ఎన్నికల్లో హడాహుడి జరిగి ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు. మరో వైపు ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. జూన్, జులైలో పంచాయితి ఎన్నికలు కూడా రాబోతున్నాయి. వరుసగా ఎన్నికల కోడ్ అమల్లో ఉండటం నిధుల విడుదలకు ఆటంకంగా మారి ఉండవచ్చు. కానీ ఇటువంటి అత్యవసర సేవలకు ఎన్నికల కోడ్‌కు సంబంధం ఉండదని, అత్యవసర ఆదేశాల మేరకు నిధులు విడుదల చేయవచ్చునని, గతంలో కూడా ఇటువంటివి జరిగాయని, నెట్‌వర్క్ ఆస్పత్రుల నిర్వాహకులు పేర్కొంటున్నారు. ఒక వేళ అత్యవసర సేవలు అయిన ఆరోగ్యశ్రీ సేవలు బంద్ చేస్తే, ప్రభుత్వంపై తీవ్ర ప్రభావం పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రజల్లో వ్యతిరేక భావన వస్తుంది. వైద్యుల సూచన వేంరకు కొంత సొమ్మును విడుదల చేసి ఆరోగ్య సేవలను కొన సాగించాలని ప్రజ లు కోరుకుం టున్నారు.




## రైతులతో మాజీ మంత్రి హరీష్‌రావు

# ముఖాముఖీ

**ఖమ్మం బ్యూరో,ప్రబాతవార్త:**

**వరంగల్, నల్గొండ, ఖమ్మంజిల్లాల పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఖమ్మంజిల్లా పర్యటనకు మాజీ మంత్రి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తన్నీరు హరీష్‌రావు ముందు రైతులు తమ గోడు వెల్లబుచ్చుకున్నారు. సత్తుపల్లిలో ఎమ్మెల్సీఎన్నికల సభ ముగించుకొని తిరిగి వస్తుండగా తల్లాడ మండలం నూతన్‌కల్ వద్ద హరీష్‌రావుకారును ఆపి రైతులు తమ గోడు వెల్లబుచ్చుకున్నారు. నూతనకల్ చెందిన రైతులు శెట్టిపల్లి లక్ష్మణ్‌రావు, శ్రీనివాసరావు, సత్యనారాయణలతో పాటు మరికొందరు రైతులు హరీష్‌రావు ముందు తమ సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా రైతులకు హరీష్‌రావు సంబాషణ ఇలా సాగింది.**

రైతు లక్ష్మణ్ రావు మాట్లాడుతూ... సార్..సార్.... వానాకాలం వ్యవసాయ సీజన్ మొదలైంది... ఇప్పటివరకు జిలుగు విత్తనాలు అందలేదు. వరిసాగు కంటే ముందు పచ్చిరొట్టని జిలుగు విత్తనాలు చల్లి పచ్చిరొట్టను పెంచి ఎరువుగా దాన్ని కలియదున్ని ఎరువుగా వాడుకుంటాం. దీంతో వరిలో అధిక దిగుబడి వస్తుంది. ఆ విత్తనాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా ఇవ్వడం లేదు.

మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ... ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వం మోసపు మాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అన్ని రకాల వరి ధాన్యానికి ఇప్పుడు సన్నరకాలకే ఇస్తామంటున్నారు. ఈ జిల్లాకు చెందిన వ్యవసాయ మంత్రి ఒక తీరుగా మాట్లాడుతారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంకొక రీతిగా చెబుతున్నారు. ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు ఉద్యమించి తీరాలి.

మరో రైతు సార్... సార్.. సాగర్ కాలుకు నీళ్ల ఇవ్వలేదు. ఏ పంటలు పండలేదు. పశుగ్రాసం కూడా కరువైంది.

హరిష్‌రావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రైతులతో దోబుచులాడుతుంది. కేసీఆర్ పదేండ్ల పాలనలో ఏనాడైనా రైతుల పంట పోలాలకు నీళ్ల ఇవ్వని దుస్థితి ఏర్పడిందా... మీరే ఆలోచించండి...? అమలు కానీ, మోసపు వాగ్దానాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి.



ఇంకో రైతు సార్ మాట్లాడుతూ సన్నరకం వరినే సాగుచేయమంటున్నారు. విత్తనాలు ప్రభుత్వం ఇవ్వడం లేదు. బహిరంగ మార్కెట్‌లో దొరికే స్థితి లేదు. నా గోడు వినేదేవరు. మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మెనిఫెస్టోలో రైతులకు ఎకరం ఒక్కంటికి రూ.15వేలు రైతుబంధు ఇస్తామని ఇవ్వలేదు. రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చేయలేదు. ఇప్పుడు దొడ్డురకం వరిని సాగు చేయవద్దని మాటలు చెబుతున్నారు. ఈ ప్రభుత్వం అన్నదాతల ఉసురు తగిలి కూలిపోక తప్పదు. రైతులను సంఘటితంగా ఉద్యమించాలి. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మీషన్ కాకతీయ క్రింద చెరువులన్నింటికి పూడికలు తీయించి రెండు పంటలకు నీళ్ల ఇచ్చినాం. రైతు పండించిన వరిదాన్యాన్ని వంద శాతం కొనుగోలు చేశాం. ఒక్క రైతులు కాదు అన్ని వర్గాలను ఈ ప్రభుత్వం మోసగించింది.

విత్తనాలు ఎప్పుడు ఇస్తారో కనుక్కోండి సార్.... రైతులు మాజీ మంత్రి హరిష్ రావు మాట్లాడుతూ వెంటనే తన చేతిలో ఉన్న సెల్‌ఫోన్ తీసి ఖమ్మం జిల్లా తల్లాడ మండల వ్యవసాయ శాఖ అధికారి తాజుద్దీన్‌ను రైతులకు పచ్చిరొట్ట, వరి విత్తనాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.

ఏవో తాజుద్దీన్: ప్రభుత్వం నుంచి విత్తనాలు రావాల్సి ఉంది సార్... రైతులు అందరికి అందేలా చూస్తాం

ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు ఎంపీ నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర జిల్లాఉపాధ్యక్ష అధ్యక్షులు తాత మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, పెద్దిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.




# నిబంధనలు గాలికి

కరకగూడెం,ప్రభాతవార్త: ద్విచక్ర వాహనానికి చిన్నతప్పు దొరికిన నిబంధనల పేరుతో జరిమానాలు విధించడం,బ్రతుకు దెరువు కొరకు ఆటోలు నడుపుకుంటుండగా ఆటోలపై భూతద్దం పెట్టినట్లు చూస్తూ వారికికూడా జరిమానాలు విధించే సంబంధిత అధికారులకు మాత్రం కళ్లముందే నిబంధనలను విస్మరించి వెళ్తున్న వాహనాలను పట్టించుకోక పోవడం పలు విమర్శలకు తావిస్తోంది. నిత్యం రహదారులపై ఏదో ఒకచోట వాహన సంబంధిత అధికారులు కానీ,పోలీసులు కానీ,వాహనాలను తనిఖీలు నిర్వహిస్తుంటారు.తనిఖీలో మాత్రం ముఖ్యంగా



ద్విచక్ర,ఆటోలు,ప్రయాణికులను చేరవేసే ట్యాక్సీలపై దృష్టి సారించి వారికి జరిమానాలు విధిస్తుండడం గమనార్హం.ఇదే సమయంలో అదే దారిగుండ వెళ్లే భారీ వాహనాల జోలికి మాత్రం వెళ్లరనే వాదనలు వినిపిస్తున్నాయి,ఓనక లారీలు వెళుతుండటం వల్ల ఇతర వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు.ఒక్కోసారి ఓనక మొత్తం రహదారిపై పడుతుండడంతో కూడా ఇబ్బందులు తప్పడం లేదు.ఓనక లారీలవల్ల ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి.కానీ సంబంధిత అధికారులు ఇటు వై దృష్టి సారించరని పలువురు భహిరం గగానే ఆరోపిన్తు న్నారు. ఇప్పటికైన ప్రమా దాలకు కారణమయ్యే భారీ వహనాలపై నిఘా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రశ్నించే గొంతును గెలిపిద్దాం

**-మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు**

మణుగూరు, ప్రభాతవార్త, మే24 :



పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు కోరారు. ఆయన శుక్రవారం ఉదయం మణుగూరు మండల కూనవరం గ్రామ పంచాయితీలో గ్రాడ్యుయేట్స్ ను కలిసి ఈనెల 27న జరగనున్న వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టు భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యంబాబు, ఎనిక ప్రసాద్, సరిత, సుజాత, వెంకటరెడ్డి, అక్కి నర్సింహారావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసుకోవాలి

**-మణుగూరు మండలంలో పర్యటించిన**

**ఎన్‌పిడీసీఎల్ ఎస్ఈ భీకంసింగ్**

మణుగూరు, ప్రభాతవార్త, మే24 :



మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి అదనంగా మరో ట్రాన్స్ ఫార్మర్‌తో పాటు జనరేటర్ ఏర్పాటు చేసుకోవాలని ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ భీకంసింగ్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలంలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన తొలుత మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని సందర్శించి విద్యుత్ సరఫరాను పరిశీలించారు. అదనంగా మరో ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కొత్తగా ఇంకో జనరేటర్ పెట్టుకోవాలన్నారు.అనంతరం సబ్ స్టేషన్ సందర్శించి అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ జీవన్‌కుమార్, ఏఈ వేణుగోపాల్, ఆస్పత్రి డాక్టర్ కే. సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## బీటీపీఎస్‌ను పరిశీలించిన ట్రాన్స్‌కో, జెన్కో సీఎండీ సయ్యద్‌అలీ ముర్తుజా రిజ్వీ

మణుగూరు, ప్రభాతవార్త, మే 24 :

మణుగూరు భద్రాద్రి థర్మల్ విద్యుత్ స్టేషన్(బీటీపీఎస్)ను శుక్రవారం ట్రాన్స్‌కో, జెన్కో సీఎండీ సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీ సందర్శించి పరిశీలించారు. అనంతరం జెన్కో, బీహెచ్ఈఎల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. యూనిట్లు, బాయిలర్స్‌లో సమస్యలు తలెత్తి విద్యుత్ ఉత్పత్తికి ఆటంకం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెన్కో డైరెక్టర్లు, బీహెచ్ఈఎల్, జెన్కో ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## మారుతి పారామెడికల్ నర్సింగ్ కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**-మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు**

మణుగూరు, ప్రభాతవార్త, మే24 :



భద్రాచలంలో మారుతి పారామెడికల్ నర్సింగ్ కాలేజీ విద్యార్థిని కారుణ్య మృతిపై వెంటనే విచారణ చేపట్టాలని, కళాశాల యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు జి.సృజన్, హర్షనాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు స్థానికి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. విద్యార్థిని మృతిపై అనేక అనుమానాలు ఉన్నాయని, మృతికి గల కారణాలు తెలుసుకుని బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మృతురాలు కుటుంబానికి రూ.25 లక్షలు ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేయాలన్నారు.లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో యువజన నాయకులు రమేష్, రంజిత్, వంశీ, సంపత్, భరత్‌లు పాల్గొన్నారు.

## నల్లమల్ల ఆశయ సాధనకోసం ముందుకు నడవాలి

**-మణుగూరు మండల సీపీఐ నాయకులు**

మణుగూరు, ప్రభాతవార్త, మే 24 :




మణుగూరు మండల సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, సీపీఐ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ నల్లమల్ల గిరిప్రసాద్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత నల్లమల్ల గిరిప్రసాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నల్లమల్ల ఆశయ సాధనకోసం ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్.లక్ష్మీనారాయణ, జంగం మోహన్‌రావు, దుర్గాల సుధాకర్, సర్వర్, జక్కుల రాజబాబు, భిక్షం, జీవీ, నాగరాజు, ప్రసాద్, వీరమల్లు, ఉమర్, సంపత్, రాజహౌళి, సీతరాములు, భీమా తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులు

**-వచ్చే నెల 10,11,12 తేదీల్లో క్లాస్‌లు**

**- మండల,శాఖ కార్యదర్శులు 500 మంది హాజరు.**

**-సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య**

మణుగూరు, ప్రభాతవార్త, మే 24 :




మణుగూరులో వచ్చే నెల 10,11,12 తేదీల్లో సీపీఎం జిల్లా రాజకీయం శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు ఆపార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య తెలిపారు. ఆయన శుక్రవారం స్థానికి సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మూడు రోజుల పాటు జరిగే రాజకీయ క్లాస్‌లకు జిల్లాలోని మండల కార్యదర్శులు, శాఖ కార్యదర్శులు, సుమారు 500 మంది హాజరవుతారని అన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రతో పాటు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు శిక్షణా తరగతులకు హాజరుకానున్నట్లు తెలిపారు. మణుగూరులో మూడు రోజులు జిల్లా నాయకత్వం ఉంటుందని అన్నారు. ప్రత్యేకంగా అతాధ్యం కొరకు ఆహ్వాన కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు గోడిశాల రాములు, గద్దల శ్రీనివాసరావు, నెల్లూరి నాగేశ్వరరావు, పిట్టల నాగమణి, దామల్ల లెనిన్ బాబు, సత్రపల్లి సాంబశివరావు, సుధాకర్, నందం ఈ శ్వర్‌రావు, బొల్లం రాజు, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అశ్వాపురం వైస్ ఎంపీపీగా బేతం రామకృష్ణ

అశ్వాపురం,మే24,ప్రభాతవార్త.



అశ్వాపురం మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షుడి ఎన్నిక శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణ అధికారి పి సైదులురెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉపాధ్యక్ష పదవికి మల్లెలమడుగు ఎంపీటీసీ బేతం రామకృష్ణ ఒక్కడే నామినేషన్ దాఖలు చేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహణ అధికారి ప్రకటించి నియామకపత్రాన్ని అందజేశారు.ఓటింగ్ ప్రక్రియలో ఎంపీపీ ముత్తినేని సుజాత కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలు ఎంపీడీఓ వరప్రసాద్ యుడిసి పద్మావతి పాల్గొన్నారు.బీఆర్ఎస్ పార్టీ మాజీ వైస్ఎంపీపీపై అవిశ్వాసం వీగడంతో ప్రస్తుత ఎన్నిక అనివార్యమైంది.

## కంపు కొడుతున్న మొండికుంట డ్రైనేజీ -ఉలుకు పలుకూలేని కాంట్రాక్టర్



అశ్వాపురం,మే24,ప్రభాతవార్త.

మొండికుంట డ్రైనేజీ నిర్మాణపనులు సారపాకకు చెందిన కాంట్రాక్టర్ ఏ ముహుర్తాన ప్రారంభించారో కాని పనులు పూర్తి కాకపోవడంతో మెయిన్‌రోడ్డు సమీపప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.మొండికుంటకు పడమట భాగాన వున్న డ్రైనేజీ కొంతవరకు ఫర్వాలేదనుకున్నా తూర్పుభాగంలో డ్రైనేజీ స్థానంలో కరెంటు స్తంభాలు వుండటంతో కాంట్రాక్టరు నిర్మాణపనులు స్తంభాలువున్న ప్రదేశంలో నిలిపివేశాడు.డ్రైనేజీ పనులు అర్ధాంతరంగా ఆగిపోవడంతో ఎక్కడి మురికినీరు అక్కడే ఆగిపోవడంతో కంపు కొడుతుంది.దీనికితోడు మెయిన్‌రోడ్డు ప్రక్కనే హోటల్ నిర్వహించే యజమాని మట్టితో డ్రైనేజీని పూడ్చటంతో గురువారం రాత్రి కురిసిన వర్షానికి మురికినీరంతా ప్రక్క నివాసాలలోనికి వెళ్ళడంతో వారు నానా అవస్థలు పడ్డారు.వర్షాకాలం సమీపిస్తుండటంతో డ్రైనేజీ పనులు త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టరును సంప్రదించాలనుకున్న గ్రామస్తులకు నిరాశే మిగులుతుంది.కాంట్రాక్టర్‌కు ఎవరు ఫోన్‌చేసినా స్పందించడు పమాధానం వుండదు.మొండికుంటలో పనులుచేయడం మావల్ల కాదని కాంట్రాక్టర్ చెపుతుండగా,అసలు అలాంటి కాంట్రాక్టర్‌కు పనులు ఎలా అప్పగించారంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.డ్రైనేజీ నిర్మాణ పనుల జాప్యంపై మొండికుంట గ్రామస్తులు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యేకు మొర పెట్టుకున్నారు.

### కొండాబత్తుల ఉపేందర్,గ్రామస్తుడు .

మొండికుంట డ్రైనేజీ నిర్మాణపనులు అస్తవ్యస్తంగా వున్నాయి.పనుల జాప్యంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.మురుగునీరు నిల్వలకు తోడు దోమలు విపరీతంగా పెరుగుతున్నాయి.కాంట్రాక్టర్‌కు ఎన్నిసార్లు చెప్పినా చూద్దాం చేద్దాం అంటున్నాడే తప్ప మా మాట వినడంలేదు.వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు స్పందించి డ్రైనేజీ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నాం.

## నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి సహాయ సంచాలకులు శ్రీనివాసరావు



రఘునాథపాలెం, మే 24, ప్రభాతవార్త:

రానున్న ఖరీఫ్ సీజన్ దృష్టిలో పెట్టుకొని వ్యవసాయం మీద ఆధారపడి సాగుచేసే సన్నచిన్నకారు రైతులు విత్తనాల కొనుగోళ్లలో జాగ్రత్తలు తీసుకోవాలని నకిలి విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు సూచించారు. శుక్రవారం రఘునాథపాలెం మండలంలోని వివిద రైతులను చైతన్యపరుస్తూ అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో అనుమానితులు ఇంటింటికి తిరిగి గుడ్డ సంచుల్లో కాని నకిలీ లేబుళ్లతో ఉన్న ప్యాకెట్లను విత్తనాలు విక్రయించి మోసం చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాంటి పరిస్థితుల్లో వారి వద్ద నమ్మి విత్తనాలు కొనుగోలు చేయవద్దని లైసెన్సు కల్గిన అధికృత డీలర్ వద్ద మాత్రమే కొనుగోలు చేసిన అనంతరం పంట దిగుబడి పూర్తయ్యే వరకు రశీదు జాగ్రత్త పర్చుకోవాలని సూచించారు. ఎవరైనా గ్రామాల్లో అనుమతి లేకుండా విత్తనాలు అమ్ముతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని రైతులకు వివరించారు. ఈ సీజన్‌లో రైతులకు అవసరమగు జిలుగు పిల్లి పెసర, పచ్చిరొట్ట, పెసర వంటి పైర్లకు కలిగే ఉపయోగాలపై అవగాహన కల్పించారు. మట్టి నమూనాలు సేకరించి వాటి ఫలితాలు తద్వారా క్షేత్ర స్థాయిలో ప్రదర్శన నిర్వహించి రైతుల్లో చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఇంటూరి భాస్కర్‌రావు, విస్తరణ అధికారులు వెంకట్‌లీల, త్రివేణి,బుచ్చిబాబు, సాయి వేదవ్యాస్, కార్తిక్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని కారుణ్యకు న్యాయం చేయాలి

కొత్తగూడెం, మే 24 - ప్రభాతవార్త:

భద్రాచలంలోని మారుతి నర్సింగ్ కాలేజీ ఘటనలో మృతి చెందిన విద్యార్థిని కారుణ్యకు న్యాయం చేయాలని, కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మాదిగ జేఏసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు అన్నారు. భద్రాచలం పట్టణంలో ఉన్న మారుతీ నర్సింగ్ కాలేజీలో జరిగిన సంఘటన అత్యంత దారుణమని, కాలేజీ హాస్టల్‌లో విద్యార్థి కారుణ్య మరణం ఆత్‌రూమ్‌లో జారి పడి విద్యార్థి మరణించిందని యాజమాన్యం చెప్పడం పలు అనుమానాలకు తావిస్తోందని అనర్నారు. సీసీ కెమేరాలో మాత్రం బిల్డింగ్ పై నుంచి పడి చనిపోయినట్లు ఉందని, కాలేజీ యాజమాన్యం మాత్రం విద్యార్థిని మరణాన్ని లెక్కలేని విధంగా వ్యవహరించి మాట్లాడంసరికాదని అన్నారు. కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకొని కుటుంబానికి తగిన న్యాయం చేయాలని లేకపోతే విద్యార్తి సంఘాలను ఐక్యపర్చి దశల వారీగా ఉద్యమిస్తామని అన్నారు. ఈ సమావేశంలో అనీల్, కుమారస్వామి, నాగేష్, క్రాంతి పాల్గొన్నారు.

## విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలి

### - కోచ్ నిరంజన్‌ను అభినందించిన జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామరెడ్డి



కొత్తగూడెం మున్సిపాలిటీ, మే 24 - ప్రభాతవార్త:

ఇటీవల కాలంలో చిన్నారులు సెల్‌ఫోన్లకే పరిమితం అవుతున్నారని, ఆన్‌లైన్ గేమ్స్‌ను ఇష్టపడుతున్నారని, కానీ ప్రతీ విద్యార్థిని క్రీడల్లో ప్రోత్సహించాలని, సమ్మర్ క్యాంపును నిర్వహించడం అభినందనీయమని జిల్లా యువజన, క్రీడల అధికారి పరంధామరెడ్డి అన్నారు. మున్సిపాలిటీలోని ప్రగతిమైదాన్‌ను శుక్రవారం ఆయన సందర్శించారు.



రాజీవ్‌పార్కులోని క్రికెట్ నెట్ ప్రాక్టీస్ గ్రౌండ్‌ను, సమ్మర్‌క్యాంప్ సందర్శించి నిర్వాహకులను అభినందించారు. క్రీడాభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తాన్నారు. సమ్మర్ కోచింగ్ క్యాంపు నిర్వాహకుడు నిరంజన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఉభయజిల్లాల్లో ఇలాంటి కోచింగ్ క్యాంపును చూడలేదని, ఇంతమంది విద్యార్థులు కోచింగ్ తీసుకోవడం అభినందనీయమని అన్నారు. ఉచితంగా క్యాంపు నిర్వహిస్తున్నందుకు కోచ్ నిరంజన్‌ను అభినందనలు తెలిపి తమ శాఖ తరపున సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

## పలు వార్డులను సందర్శించిన మున్సిపల్ చైర్మన్



ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త24:

రెండు రోజుల క్రితం రాత్రి వచ్చిన ఆకాల భారీ ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం దాటికి నష్టం జరిగిన పలు వార్డులను మున్సిపల్ చైర్మన్‌దమాలపాటి వెంకటేశ్వరరావు సందర్శించారు. 20 వార్డులో భారీ ఈదురు గాలులకు నేల కూలీన విద్యుత్ స్తంభాల విషయన్ని స్థానికవార్డు కౌన్సిలర్ మొగిలి లక్ష్మి చైర్మన్‌కు సమాచారం ఇవ్వగా అయన అప్రాంతాన్ని సందర్శించారు.దీంతో వార్డులో వివిధ ప్రాంతాలను సైతంపరిశీలించారు.తక్షణమే మరమ్మతులు చేయించే కార్యక్రమం చెపట్టారు.వారి నాయకులు,వార్డు భాద్యులు ఉన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఐటికి సంబంధించి తప్పడు పత్రాలు సమర్పిస్తే సరి చేసుకోండి : జీఎం



ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త24:

ఐటీ (ఆదాయపు పన్ను) నుంచి తప్పించుకునేందుకు కొందరు కార్మికులు తప్పడు ఐటీ మిహయింపు పత్రాలు దాఖలు చేసి కొంత ఐటీ రిటర్న్నస్ పొంది ఉన్నట్లు మా దృష్టికి వచ్చినట్లు ఏరియా జీఎం జాన్ ఆనంద్ తెలిపారు.ఈ సందర్భంగ అయన శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పలు సూచనలు సలహాలు ఇచ్చారు.ఇలాంటి తప్పడు పత్రాలు ఎమైన,ఎవరైన దాఖలు చేస్తే తక్షణమే సరి చేసుకోవాలన్నారు.లేదంటే వారు తీసుకున్నఐటీ రిటర్నస్ అదనంగ 200శాతం పెనాల్టీతో పాటు న్యాయ విచారణ,క్రిమినల్ కేసు నమోదుతోపాటు జైలుకు పోవాల్సి వస్తుందన్నారు.దీని దృష్ట్యాకార్మికుల వారి తప్పలు సరి చేసుకోవాలన్నారు.

## క్రిమినల్ కావాలా విద్యావంతుడు కావాలో తెల్చుకోండి



ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త24:

వ్యక్తిగత స్వార్థ ప్రమోజనాల కోసం అనేక మందిని బెదరింపులకు గురిచేసి దాదాప 50కి పైగా కేసుల్లో నిందుతుడిగా ఉన్న తీన్మార్ మల్లన్న ఓటువేస్తే క్రిమినల్‌ను శాసనసభకు పంపినవారమైతామని, దీన్ని విద్యావంతులైన గ్రాడ్యుయోట్స్ గుర్తించి సరైన విద్యావంతుడు సామాజీకి సేవాదృక్పదం కలిగిన బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డి ఓటు వేయాలని ఆత్మకమిటీ మాజీ అధ్యక్షుడు భావ్‌సింగ్,ఉద్యమకారుడు ఆదూరి రవిలు గ్రాడ్యుయోట్‌ఓటర్లను అభ్యర్థించారు.ఈ మేరకు శుక్రవారం 20వ వార్డులో ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వ మోసం పూరిత వాగ్దానాలు వారి ఆరునెలలపరిపాలనతో తేటతెల్లమైందన్నారు.కాంగ్రెస్ బిజేపి ఒక్కటై తెలంగాణను ఆగం చేయాలని చూస్తున్నట్టు దీన్ని గమనించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హరిప్రసాద్, శివ, శశికాంత్,నరేష్,జంపన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుకను గెలిపించండి

వేములపల్లి ప్రభాతవార్త:

ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ వేములపల్లి మండల అధ్యక్షులు చిర్ర సాంబమూర్తి యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి కోరారు. శుక్రవారం బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలుపు కోసం మండల కేంద్రంలో విస్తృత ప్రచారం నిర్వహించి బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అనేక పార్టీలు మారి అనేకమందిని బ్లాక్ మెయిల్ చేసి నిరుద్యోగుల్ని మోసం చేశారన్నారు.

## రాంక్యా తండాలో సీజనల్ వ్యాధుల నుంచి రక్షించాలి
## పేరుకుపోయిన పారిశుద్ధ్యంపై గిరిజనులు ఆవేదన
## డ్రైనేజి లేక రోడ్లపై ప్రవహిస్తున్న దుర్గంధం
## గేట్ వాల్ లీకేజీ వల్ల ఇక్కట్లు
## తండాలు సందర్శించిన అధికార బృందం



**రఘునాథపాలెం, మే 24, ప్రభాతవార్త:**
మారుమూల గిరిజన తండాలో రోడ్లపై నీరు ప్రవహిస్తూ పారిశుద్ధ్యం పేరుకుపోయి సీజన్ వ్యాదులు ప్రబలకుండా ప్రజలు రక్షించాలని కోరుతూ శుక్రవారం రాంక్యా తండ గ్రామంలో అధికారుల బృందం సందర్శించిన సందర్భంగా తండా వాసులు తమను మొరపెట్టుకున్నారు. పూర్తిగా గిరిజనులు నివశిస్తున్న ఈ తండాల్లో సైడ్ డ్రైనేజి లేకపోవడం వల్ల వాటర్ ట్యాంక్ గేటు లీకేజి కావడంతో మురుగునీరు చేరి దుర్గందం వెదజల్లుతుంది. ఎక్కడ చూసిన పారిశుద్ధ్యం పేరుకుపోయి వ్యాదులు ప్రబలే ప్రమాదం ఉందని తండాల్లో నివశిస్తున్న లంబాడిలు, వృద్దులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో వరుసగా కురుస్తున్న వర్షాల వల్ల నిరంతరం రోడ్లపై నీరు నిలిచి బురదమయంగా ఏర్పడి ఇండ్ల మధ్యలో ఖాళీగా ఉన్న స్థలంలో నీరు నిల్వ పేరుకుపోయింది. దీంతో పారిశుద్ధ్యం లోపించి దోమలు వీపరీతంగా పెరిగి డెంగ్యూ మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని తండా వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు దృష్టికి ఎన్నిసార్లు తీసుకువెళ్లిన పట్టించుకునే పాపాన పోలేదని ముందస్తుగా వ్యాదుల బారిన పడకుండా ఫ్యాగింగ్, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేసి దోమల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని తండాను సందర్శించిన ప్రత్యేక అధికారి ఇంటూరి భాస్కర్‌రావు మొరపెట్టుకున్నారు. నామమాత్రమే కాకుండా తండాల్లోని వీధి విధుల్లో సైడ్ డ్రైన్ ఏర్పాటు చేసి పారిశుద్ధ్యం పనులు చేపట్టాలని సీజనల్ వ్యాదుల నుండి గిరిజనులు కాపాడాలని వాపోతున్నారు. రఘునాథపాలెం మండలానికి అత్యంత సుదూర ప్రాంతంలో ఉన్నటువంటి ర్యాంక తండాలో గతంలో పలుమార్లు మండల జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన కూడా గేట్‌వాల్ లీకేజి డ్రైనేజి సమస్యలు పారిశుద్ధ్యం మురుగునీరు ఇండ్ల ఆవాస ప్రాంతాల్లో నిల్వ ఉన్న నీరుతో పాటు రహదారులు చుట్టూ రోజుల తరబడి నీరు నిలిచి ఉన్న తీరు తెన్నులపై ఇప్పటికైనా చొరవ తీసుకొని ప్రజలను కాపాడాలని లేని యేడల ఉద్యమాలు నిర్వహిస్తామని పివైఎల్ బృందం హెచ్చరించింది. జిల్లా అధ్యక్షులు జాటోత్ ప్రేమ్‌సింగ్, బృందం సభ్యులు ఇస్లావత్ రమేష్, కేలోత్ భజన్, అజ్మీర ఉప్పిసింగ్, రాజాసేవాలాల్ ఈ మేరకు గ్రామానికి విచ్చేసిన ప్రత్యేక అధికారికి సమస్యలతో కూడిన వినతిని విన్నవించారు.

## ఎన్నికల విధులను సమర్దవంతంగా చేపట్టాలి
### జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వి.పి.గౌతమ్




**ఖమ్మం ప్రభాతవార్త:**
శిక్షణను సద్వినియోగం చేసుకొని, ఎన్నికల విధులను సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ విపి.గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టర్, స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోపలింగ్ సిబ్బందికి చేపట్టిన శిక్షణ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికకు ఆషామాషిగా ఈ ఎన్నికలను ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల లాగానే భావించాలని అన్నారు. ఎన్నికలలో ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం సరఫరా చేసిన వైలెట్ కలర్ స్కెచ్‌పెన్, ఇండెలిబుల్ ఇంకులు మాత్రమే వినియోగించాలని తెలిపారు. బ్యాలెట్ బాక్సుల రవాణాకు ఆర్టీసీ బస్సులు జిపిఎస్‌తో సిద్దం చేసుకోవాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, ఎస్టీసి ఎం.రాజేశ్వరి, డిఆర్డీఏ సన్యాసయ్య, జిల్లా ఉపాధి కల్పన అధికారి కె.శ్రీరామ్, అధికారులు తదితరులు ఉన్నారు.

## రాకేష్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మెచ్చా ప్రచారం



**అశ్వారావుపేట రూరల్, మే 24 ప్రభాతవార్త:**
ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టుభద్రుల స్థానానికి గాను బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శుక్రవారం అశ్వారావుపేటలో ప్రచారం నిర్వహించారు. పట్టణంలో దుకాణ సముదాయాల్లో ఆయన పర్యటించి పట్టభద్రులను కలుసుకొని ఓట్లు అభ్యర్థించారు. ఈ క్రమంలో మెచ్చా మాట్లాడుతూ కాంగ్రెస్ మోసాలను వివరిస్తూ వారిపై పోరాడేందుకు విద్యావంతుడైన బిఆర్ఎస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంకా ప్రసాద్, మోహన్‌రెడ్డి, రాంబాబు, రవి, వెంకన్నబాబు, శ్రీను, హరి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ నాయకులు



**దమ్మపేట, మే 24 ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ మండల బిఆర్ఎస్ నాయకులు శుక్రకవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల స్థానానికి గాను బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పలువురు పట్టభద్రులను కలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో పర్వతనేని రామకృష్ణ, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దొడ్డా రమేష్, కూకలకుంట కిషోర్ ఉన్నారు.

## గాయపడిన వ్యక్తులను పరామర్శించిన జారె



**దమ్మపేట, మే 24 ప్రభాతవార్త:**
రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న దమ్మపేట మండలానికి చెందిన వ్యక్తులను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ శుక్రవారం పరామర్శించారు. మండల పరిధిలోని లింగాలపల్లికి చెందిన తంగెళ్ళ పవన్, పొట్టా మహేష్‌లు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో ఇరువురు సత్తుపల్లిలోని ఓ ప్రైవేట వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో జారె సత్తుపల్లి వెళ్ళి వైద్యశాలలో వారిని పరామర్శించి ట్రీట్‌మెంట్ జరుగుతున్న విధానాన్ని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం కోసం సహకరిస్తానని వారికి జారె ధైర్యం చెప్పారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## 29న దమ్మపేట లో అద్లెటిక్స్ ఎంపికలు

**దమ్మపేట,ఏజెన్సీ,మే,24,ప్రభాతవార్త**
;భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అద్లెటిక్స్ అసోసియేషన్ అధ్వర్యంలో ఈ నెల 29 వ తేదిన దమ్మపేట ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షిల్ స్కూల్లో అద్లెటిక్స్ పరుగుపందెం పోటిల ఎంపికలు జరుగుతాయని జిల్లా అసోసియేషన్ జనరల్ సెక్రెటరి కె.మహిధర్ తెలిపారు.ఆయన మాట్లాడుతూ 29 తేది ఉదయం 8 గం ; నుండి జిల్లా స్థాయి అద్లెటిక్స్ పరుగుపందెం పోటిలు నిర్వహిస్తామని,ఈ ఎంపికలో 8,10,12,14,16,18,20.సంవత్సరాల లోపు బాలబాలికలకు మరియు స్త్రి,పురుషులకు ఎంపికలు జరుగుతాయన్నారు.ఈ ఎంపికలలో ప్రతిభ చూపిన వారికి జూన్ 6 వ తేదిన హనుమకొండ జవహర్లాల్ నెహ్రు స్టేడియంలో జరిగే రాష్ట్ర పోటిలకు పంపుతామని తెలిపారు.కావున జిల్లాలోని అద్లెట్లు ఈ నెల 29 తేదిన ఉదయం 8 గంలకు అద్లెటిక్ కోచ్ జె.కృష్ణకు రిపోర్ట్ చేయలని వివరాలకు 7013552707 సంప్రదించాలని తెలిపారు.

## మాజీ మంత్రి హారిష్‌రావును కలిసిన జోగేశ్వరావు



**దమ్మపేట,ఏజెన్సీ,మే,24,ప్రభాతవార్త**
;పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనానికి సత్తుపల్లి నియోజకవర్గనికి వవిచ్చేసిన మాజీమంత్రి హరీష్‌రావుని దమ్మపేట మాజీ సోసైటి చైర్మన్ రావు జోగేశ్వరావు కలిసారు.ఈ సందర్బంగా మండలంలోని రాజకీయ పరిస్థితుల గురించి హరీష్‌రావు జోగేశ్వరావుతో చర్చించారు.అలాగే ఎమ్మెల్సీ ఎన్నికలలో ఏనుగుల రాకేష్ రెడ్డి విజయనికి కృషిచేయలని తెలిపారు.ఈ కార్యక్రమనికి ముష్టిబండ మాజీసర్పంచ్ తిరుపతిరవు,నరేంద్ర,ప్రసాద్,రవీంద్ర తదితరులు ఉన్నారు.

## జూన్ 1న హనుమజ్జయంతి ఉత్సవం

**అశ్వారావుపేట రూరల్, మే 24 ప్రభాతవార్త:**
పట్టణ సమీప నందమూరి నగర్‌లో వేంచేసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో జూన్ 1వ తేదీన హనుమజ్జయంతి ఉత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, పండ్ల రసాలతో, సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు, లక్ష తమల పాకుల పూజ అదే విధంగా మద్యాహ్నం స్వామివారి సన్నిధిలో మహా అన్నప్రసాద కార్యక్రమం జరుగుతుందని కావున ప్రతీ ఒక్కరూ హనుమజ్జయంతి ఉత్సవంలో పాల్గొనాలని కోరారు.

## నేటి నుండి పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ

**దమ్మపేట, మే 24 ప్రభాతవార్త:**
మండల కేంద్రం దమ్మపేట విశాల సహకార పరపతి సంఘంలో నేటి నుండి రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వానాకాలం సీజన్ నేపథ్యంలో రైతులకు పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగులు 249 క్వింటాలు, జనుములు 70 క్వింటాలు వచ్చి ఉన్నాయని వీటిని శనివారం ఉదయం 10గంటల నుండి రైతులకు సొసైటీలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇందులో జీలుగులు 30 కేజీల బస్తా రూ.1116లు, జనుములు 40 కేజీల బస్తా రూ.1448లకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు గాను రైతులు తమ పరిధిలోని ఎఇఒ దగ్గరకు వెళ్ళి ఆధార్‌కార్డు, భూమి పాస్‌బుక్ జిరాక్స్‌లను సమర్పించి టోకెన్ తీసుకున్న తరువాత సొసైటీకి విత్తనాల కోసం రావాలని రైతులకు సూచించారు.

## పట్టభద్రుల ఉప ఎన్నిక ఏర్పాట్లు పూర్తి చేయాలి
### అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



ఖమ్మం ప్రభాతవార్త:
ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉప ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేయాలని సహాయ రిటర్నింగ్ అధికారి అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉప ఎన్నిక నోడల్ అధికారులతో అదనపు కలెక్టర్ సమావేశమై ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు కావాల్సిన ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలన్నారు. సిబ్బంది ఏర్పాట్లు పూర్తి అయినట్లు మొదటి దఫా శిక్షణ ఇచ్చినట్లు ఆయన అన్నారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల ఏర్పాట్లు చేయాలన్నారు. ఎలక్టోరల్ మార్క్ కాఫీ సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఎస్డీసి రాజేశ్వరి, డిపిఒ హరికిషన్, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్‌కుమార్, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ శ్రీలత, జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్, కలెక్టరేట్ ఏవో అరుణ, ఎంవిఐ వెంకట రమణ, విద్యుత్ డిఇ రామారావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు మదన్‌గోపాల్, మీనన్, రాంబాబు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మధిరలో విత్తన మేళా

మధిరరూరల్, మే 24, ప్రభాతవార్త:
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని మధిర వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో శుక్రవారం విత్తన మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ పరిశోధనా స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ రుక్మిణి మాట్లాడుతూ రైతులు వాణిజ్య పంటలైన పత్తి, మిర్చికి ప్రత్యామ్నాయంగా పప్పు ధాన్యాలైన పెసర, మినుము, కంది పంటలను అంతర్ పంటలుగా సాగు చేసినట్లయితే భూసారం పెరుగుతుందని తద్వారా పంటల దిగుబడి గణనీయంగా పెరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ విత్తనమేళాలో వరి, పెసర, మినుము, కంది విత్తనాలను రైతులకు సబ్సిడీపై విక్రయించారు. ఈ కార్యక్రమంలో కీటక శాస్త్రవేత్త నాగస్వాతి, అభ్యుదయ రైతులు కర్నాటి రామ్మోహన్‌రావు, గుంటూరు జిల్లాకు చెందిన కొల్ల సాంబశివారెడ్డి, కృష్ణాజిల్లాకు చెందిన పూట్ల వీరభద్రం, కుదుముల వెంకట్రామిరెడ్డితోపాటు ఖమ్మంజిల్లాకు చెందిన 150మంది రైతులు పాల్గొన్నారు.

## విత్తనాల కొనుగోళ్లలో అవగాహన కలిగి ఉండాలి



మధిరరూరల్, మే 24, ప్రభాతవార్త:
రైతులు విత్తనాల కొనుగోళ్ల సమస్యలు అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయశాఖ అధికారులు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని ఖమ్మంపాడు, ఆత్కూరు, రొంపిమళ్ల, వంగవీడు, మాటూరు, నిధానపురం, ఇల్లూరు గ్రామాల్లో విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత వానాకాలం పంటల సాగుకు అవసరమైన విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు సరైన అవగాహన కలిగి ఉండాలని తద్వారా భవిష్యత్‌లో జరిగే పంట నష్టాలకు తగిన పరిహారాన్ని పొందవచ్చునని సూచించారు. వ్యవసాయశాఖ ద్వారా గుర్తింపు పొందిన ఆధీకృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, గ్రామాల్లో రాత్రికి రాత్రి వచ్చి విక్రయించే నకిలీ విక్రయదారుల నుంచి విత్తనాలు ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయవద్దన్నారు. బీజీ-3పేరుతో చెలామణి అవుతున్న హెచ్‌టీ పత్తి విత్తనాలకు జీఈఏసీ అనుమతి లేనందున ఈరకం విత్తనాలను కొనడం, అమ్మడం, సాగుచేయడం నేరమని పేర్కొన్నారు. నిర్ణీత ఫార్మాట్‌లో ఉన్న బిల్లు అనగా దుకాణదారుని అడ్రస్ పేరు, సీడ్స్ లైసెన్స్ నెంబర్, జీఎస్టీ నెంబర్ ఉన్న రసీదును మాత్రమే అంగీకరించాలని తెలిపారు. కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రసీదుపై విత్తన కంపెనీ పేరు, విత్తనరకం పేరు, లాట్‌నెంబర్, గడువు తేదీ, డీలర్ సంతకం తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు వంశీకృష్ణ, సింధూర్, రవితేజ, అమృత, ప్రవల్లిక, శిరీష, నిఖిత, రైతులు పాల్గొన్నారు.

## పాస్టర్స్ కమిటీ ఏర్పాటు



కారేపల్లి, మే 24,, ప్రభాతవార్త :
ఏసుక్రీస్తు ఈ లోకంలో ని ప్రజలందరికీ ప్రేమ, అప్యాయతను నేర్పించారని, ఎదుటివారిని ప్రేమించేగుణం మనలో ఉండాలని పాస్టర్ కిషన్ లాల్ రాజపుత్, అన్నారు మండల పరిధిలోని పోలంపల్లి గ్రామంలో శుక్రవారం సింగరేణి మండల పాస్టర్స్ నూతన కమిటీని పోలంపల్లి ఆరాధన ప్రార్థన మందిరములో జాన్ ప్రకాష్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో నూతన కమిటీ నెఫెలోషిప్ వ్యవస్థాపకులు టి. మధు సుధన్ రావు, అధ్యక్షులు గా జి. ప్రేమ్ సాగర్, ప్రధాన కార్యదర్శి ఎస్. విలియం కేరీ, అధ్యక్షులు, గాద్సన్, ఉపాధ్యక్షులుపాల్ రాజు, స్టీఫెన్ పాల్, సహాయ కార్యదర్శి జాన్ ప్రకాష్, జాషువా, ప్రచార కార్యదర్శిజయ రాజు, ఉపేందర్, కోశాధికారిమోషే లను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా రాజపుతు మాట్లాడుతూ మనమందరం వివిధ స్థాయిలలో నిరాశ నిరాశతో వ్యవహరిస్తా మన్నారు జీవితం కోసం బేరంలో ఉన్న ఏకైక ప్లస్ ఏమిటంటే, ఒక స్వర్గం, ఒక చిరునవ్వు, ఒక సాంత్వన కలిగించే పదం దయగల వ్యక్తుల ద్వారా మనం మార్గంలో సేకరించడం, అటువంటి దయగల ఆత్మ మన జీవితంలో క్షణికమైన అంశం కావచ్చే, వారి దయ లేదా మాటలు మన మనసులో స్థిర స్థాయిగా నిలిచిపోతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి
### రైతులు రసీదులు తీసుకొని విత్తనాలు కొనాలి



కారేపల్లి, మే 24, ప్రభాతవార్త :
గ్రామీణ ప్రాంతాల్లో రైతులు నకిలీల విత్తనాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని రైతులు తప్పనిసరిగా కొనుగోలు చేసే విత్తనాలకు రసీదుల పొందాలని ఏ ఈ ఓ ప్రమీల అన్నారు మండల పరిధిలోని పోలంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆమె మాట్లాడుతూ విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోని యెడల పంటల సాగులో విత్తనం మొలకెత్తకపోవడం, ఎక్కువగా తెగుళ్ళు, చీడపీడలు ఆశించడం వల్ల పంటనష్టం జరుగుతుంది. తద్వారా రైతు సోదరులు విత్తన ఎంపికలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు మంచి నాణ్యత, మొలకెత్తే శక్తి కలిగిన విత్తనాన్ని ఎంపిక చేసుకోవాలన్నారు. విత్తనాలను ఎంచుకొనే క్రమంలో కొన్ని జాగ్రత్తలు పాటించి అధీకృత విత్తన డీలర్ల వద్దనే కొనుగోలు చేసుకోవాలి. ఇలా కొనడం ద్వారా పంటనష్టం జరిగినపుడు రైతులు వ్యవసాయ ఉన్నత అధికారులను సంప్రదించి నష్టపరిహారం పొందవచ్చు అన్నారు విత్తనాలు ఉన్న సంచులు సరైన సీలుతో గగంతో ఉన్న వాటినే కొనుగోలు చేయాలన్నారు విత్తనాలు ఉన్న సంచులు సరైన సీలుతో ధృవీకరణ పత్రంతో ఉన్న వాటినే కొనుగోలు చేయడంతో పాటు విత్తన సంచులపై విత్తనరకం, ల్యాబ్ నంబర్, గడువు తేది తదితర వివరాలు సరిగా ఉన్నాయో లేవో చూసుకున్న తరువాత మాత్రమే తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వాంకుడోత్ కుమార్ ఎట్టి కోటేశ్వరరావు ఎల్లయ్య భద్రమ్మ కాంతమ్మ సర్వయ్య విజయలక్ష్మి అంజి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ మాజీమంత్రిని కలిసిన నాయకులు



మధిరరూరల్, మే 24, ప్రభాతవార్త:
మధిరలో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన ఏపీ ఎక్సైజ్‌శాఖ మాజీమంత్రి కొత్తపల్లి జవహర్‌ను శుక్రవారం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, బీజేపీ జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబ శివరావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్‌లు కలిశారు.




### కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## వారం రోజులలో బి టి రహదారి ఏర్పాటు
### వార్త ప్రభావం





కారేపలి, మే 24, ప్రభాతవార్త :
ఎట్టికెలకు సంవత్సర కాలంగా పెండింగులో రహదారి పనులు వార్తా కథనాలతో పున ప్రారంభమయ్యాయి కొన్ని నెలలుగా ఈ రహదారి వల్ల ఆదివాసి కుటుంబాలు పడుతున్న ఇబ్బందులను వార్తా కథన రూపంలో పెంచిన క్రమంలో సంబంధిత అధికారులు త్వరితగతిన నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నారు ఇదేం రహదారి మా గోల్డ్ పట్టించుకోరా సంవత్సరం దాటిన పూర్తికాని రహదారి అనే శీర్షికపై ఈనెల 22వ తేదీన వార్తాపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన రహదారి కాంట్రాక్టర్ బి టి ఏర్పాటుకు శుక్రవారం పనులు ప్రారంభించారు రహదారికి సంబంధించి చేపట్టిన పనులను ముమ్మరం చేశారు వారం రోజుల వ్యవధిలో తారు రోడ్డు నిర్మాణం పూర్తయ్యేలా చూస్తామని తెలిపారు సంవత్సర కాలం నుండి ఆది వాసులు పడుతున్న ఇబ్బందులను ఈ రహదారి ఏర్పాటుతో తొలగిపోయే అవకాశం ఉంది.

## బాధిత కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయం



కారేపల్లి, మే 24,, ప్రభాతవార్త :
మండలం ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన తాటి సంతోష్ కుటుంబానికి మాదారం ఎంపీటీసీ భాగం రూపా నాగేశ్వరరావు పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని శుక్రవారం కుటుంబ సభ్యులకు అందజేశారు మాదారం గ్రామంలో తాటి కిట్టయ్య, స్వరూప ల రెండవ కుమారుడు తాటి సంతోష్ గత వారం రోజుల క్రితం బావికి ఈతకని వెళ్లి ప్రమాదవశాత్తు బావిలో మునిగి చనిపోయాడు, ఈ విషయం తెలుసుకున్న మాదారం గ్రామపంచాయతీ ఎంపిటిసి భాగం నాగేశ్వరరావు, రూప అందజేయగా గుర్రం కిట్టు చేతుల ఆ కుటుంబానికి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాదారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగళ్ళ సీతయ్య మూడు ఈశ్వరి ఎల్లబోయిన గణేష తిరుమలగిరి ప్రసాద్ 1 వార్డు మెంబర్ ఎల్లబోయిన ఆరుణ, 2వార్డు మెంబర్ కల్తి రామారావు, గ్రామ పెద్దలు పూణెం వెంకటి నాలి మధు, బీమల వెంకన్న పూణెం ఎర్రయ్య. పబ్బుల శరత్ చీమల మంజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పాలిసెట్ ప్రవేశ పరీక్ష

మధిరరూరల్, మే 24, ప్రభాతవార్త:
మధిరలో శుక్రవారం నిర్వహించిన పాలిసెట్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని పాలిటెక్నిక్ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్, పాలిసెట్ జిల్లా కోఆర్డినేటర్ మల్యాల రామస్వామి తెలిపారు. మధిరలోని టీవీఎం పాఠశాల పరీక్షా కేంద్రంలో 220మందికిగానూ 192మంది విద్యార్థులు, సీపీఎస్ పాఠశాల పరీక్షా కేంద్రంలో 190మందికిగానూ 167మంది విద్యార్థులు హాజరయ్యారని పేర్కొన్నారు. పరీక్ష నిర్వహణకు సహకరించిన స్టేట్ అబ్జర్వర్ కె.వీరస్వామి, జిల్లా అసిస్టెంట్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, సూపరింటెండెంట్‌లుగా వై.ప్రభాకర్, సీహెచ్.శ్రీహరి, అసిస్టెంట్ చీఫ్ సూపరింటెండెంట్‌లుగా సుగ్గల రామకృష్ణ, మేడేపల్లి శ్రీనివాసరావు, సెంటర్ అబ్జర్వర్లు షేక్.జాన్‌పాషా, బి.సురేందర్, ఆఫీసు సూపరింటెండెంట్‌గా యుగేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు

## రాయల శేషగిరిరావు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు



తల్లాడ, మే 24, (ప్రభాతవార్త)

డిసిఎంఎస్ మాజీ చైర్మన్, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు రాయల శేషగిరిరావు కుటుంబాన్ని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు పరామర్శించారు. శుక్రవారం ఆయన ఇంటికి వెళ్ళి చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడారు. శేషగిరిరావు మరణానికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. తనతో కూడా శేషగిరిరావుకు పరిచయాలు ఉన్నాయని



డిసిఎంఎస్ చైర్మన్‌గా పనిచేసిన సమయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలపై తనతో చర్చించారని, ముఖ్యమంత్రితో కూడా ఆయనకు సన్నిహిత సంబంధాలున్నాయని గుర్తు చేస్తూ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన కుమారులు రఘునందన్, రేవంత్‌తో కొద్ది సేపు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నామా నాగేశ్వరరావు, తాతా మధు, సండ్ర వెంకట వీరయ్య, దొడ్డా శ్రీను, వీరమోహన్‌రెడ్డి, వెంక లాల్, మువ్వా మురళి, కేతినేని చలపతి, నాయుడు శ్రీను, దగ్గుల శ్రీనివాసరెడ్డి, జట్పీటిసి దిరిశాల ప్రమీల, దిరిశాల దాసూరావు కొండపల్లి చంద్రశేఖర్, రిటైర్డ్ వీఆర్‌ఓ కొండపల్లి సత్య ప్రసాదరావు తదితరులున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన గోపాల్ రెడ్డి,

కామేపల్లి, మే 24 (ప్రభాతవార్త):



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని టీపీసీసీ జనరల్ సెక్రటరీ రాంరెడ్డి గోపాల్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి శ్రీ చరణ్ రెడ్డి శుక్రవారం రాష్ట్ర రాజధానిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి దృష్టికి పలు సమస్యలను వారు తీసుకెళ్లగా వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ప్రజలకు అండగా ఉంటుందని, ప్రజలకు న్యాయం చేయడమే తమ లక్ష్యం అన్నారు.ఏ ఆపద వచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కానీ నాయకులని వదులుకోవద్దు అని ...మీకు అండగా నేనుంటాను ...మీరు ఏ విషయంలోనైనా ముందుకెళ్లండి కార్యకర్తలకు అండగా ఉండండి అని సీఎం రేవంత్ రెడ్డి రామ్ రెడ్డి గోపాల్‌రెడ్డి,శ్రీ చరణ్ రెడ్డిలకు భరోసా ఇచ్చారు.

## నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

ఖమ్మం, మే 24, (ప్రభాతవార్త):

నకిలీ విత్తనాలు విక్రయించేందుకు కొందరు వ్యాపారులు గ్రామాల్లోకి సైతం వస్తున్నారని అటువంటి వారిపట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం అర్బన్ ఏఈవో బాలబత్తుల శిరిణ్మయి రైతులకు సూచించారు. ఖమ్మం అర్బన్ మండలం రామన్నపేట, ఖానాపురంహవేలి గ్రామాల్లో శుక్రవారం రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల అవసరాలను ఆసరా చేసుకొని కొందరు వ్యాపారులు నకిలీ విత్తనాలు విక్రయించేందుకు వస్తున్నారని, అటువంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా ఇంటింటికి వెళ్లి విత్తనాలు విక్రయిస్తే వారి వివరాలను వ్యవసాయశాఖ అధికారులకు తెలియజేయాలని సూచించారు. గుర్తింపు పొందిన అధికృత డీలర్ల నుంచి మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని ఆమె సూచించారు.

## పోస్టాఫీస్‌లో ప్రతి ఒక్కరూ బీమా పాలసీ తీసుకోండి - సబ్ డివిజన్ ఇన్స్‌పెక్టర్ కె. ప్రవీణ్‌కుమార్



కల్లూరు, మే 24, (ప్రభాతవార్త)

పోస్టాఫీస్‌లో ప్రతి ఒక్కరూ బీమా పాలసీ తీసుకోవాలని సత్తుపల్లి సబ్ డివిజన్ ఇన్స్‌పెక్టర్ కె. ప్రవీణ్‌కుమార్ అన్నారు. కల్లూరు మేజర్ గ్రామపంచాయితీ పరిధిలోని శాంతినగర్ నందు కాకాటి ధనమ్మ కుటుంబ సభ్యులకు రూ. 10 లక్షల చెక్కును సత్తుపల్లి సబ్ డివిజన్ ఇన్స్‌పెక్టర్ ప్రవీణ్‌కుమార్ చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లూరు పోస్టాఫీస్ నందు రూ. 399లతో కాకాటి ధనమ్మ టాటా పాలసీ తీసుకోగా ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో ఆమెకు మంజూరైన ఇన్సూరెన్స్ నగదును నామిని అయిన ఆమె కుమారుడికి రూ. 10 లక్షల చెక్కును అందజేశారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్కినేని రఘు, ఎస్‌పిఎం ఎం. రామకృష్ణ, రాజా, రాజేంద్రప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## దౌర్జన్యానికి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోండి - ఏఐసిసి క్రైస్తవ నాయకుల డిమాండ్



కల్లూరు, మే 24, (ప్రభాతవార్త)

మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వెంబడి తన నివాస గృహం నందు గత 45 సంవత్సరాలుగా నివాసముంటున్న దైవజనురాలు పాతూరి కాంతమ్మ ఇంటి వద్దకి వచ్చే దారికి ఏర్పాటు చేసుకున్న దారి గోడను దౌర్జన్యంగా పగలగొట్టి తీవ్ర మనస్తాపానికి గురిచేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఏఐసిసి మండల అధ్యక్షులు తేళ్ళ ఎబినేజర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో సత్తుపల్లి నియోజకవర్గ ఏఐసిసి క్రైస్తవ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఇలాంటి సంఘటనల పట్ల క్రైస్తవ సమాజం అంత శాంతియుతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఇలాంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు టి. నిర్మల్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాసి బాలరాజు, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి దేవిడ్‌రాజు, మోదుగు ఒనేసిము, స్టీఫెన్, టి. సంజీవరావు, గడ్డం యోహాను, దాసరి నతానియేల్, టి. ఇశ్రాయేల్ తిమోతి, మోదుగు జాన్ పరంజ్యోతి, దయాకర్. ఆదూరి రాజశేఖర్, నారాయణ, కె. జాన్‌పాల్, సుందర్ రాజు, సుధీర్‌తో పాటు ఐదు మండలాల క్రైస్తవ నాయకులు పాల్గొన్నారు.

## చెన్నూరు సొసైటిలో జీలుగులు పంపిణి



కల్లూరు, మే 24, (ప్రభాతవార్త)

కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు ప్రాథమిక సహకార సంఘం ఆవరణలో శుక్రవారం సొసైటి పరిధిలో ఉన్న రైతులకు పచ్చి రొట్ట విత్తనాలు వ్యవసాయ శాఖ అధికారిని రూప పంపిణీ చేశారు. రైతులు భూసారం పెంచేందుకు జీలుగులను సాగు చేస్తున్న పొలంలో ఎరువుగా వాడుకుని దిగుబడిని పెంచేందుకు ప్రతి రైతు వాడుకోవాలని ఆమె రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో సీఈఓ మురళి, సిబ్బంది, చంద్రు పట్ల, రఘునాథగూడెం, వాచ్యానాయక్ తండా, యజ్ఞనారాయణపురం, ఎర్రబోయినపల్లి గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## విత్తన ఎంపికలపై అవగాన





తల్లాడ, మే 24, (ప్రభాతవార్త)

వానా కాలానికి సంబంధించి విత్తన ఎంపికల విషయంలో తీసుకోవాల్సి జాగ్రత్తలపై మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని వెంగన్నపేట గ్రామంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎండి. తాజుద్దీన్ మాట్లాడుతూ రైతులందరూ కూడా లైసెన్సు కలిగిన దుకాణాల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని, అదే విధంగా కొనుగోలు చేసిన వాటికి తప్పనిసరిగా రశీదు తీసుకుని దానిని పంట కాలం అయిపోయే వరకు జాగ్రత్తగా భద్రపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎఈవోలు గురుమూర్తి, శివకుమార్, త్రివేణి, నాగుల్ మీరా, హసీనా బేగం, నాగేశ్వరరావు, సాయి కుమార్, నరేష్, రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి గెలుపు ఖాయం



తల్లాడ, మే 24, (ప్రభాతవార్త)

ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సి బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి గెలుపు ఖాయం అని ఆ పార్టీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్సి ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం బిజెపి మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని పాఠశాలలు, ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకులు, విద్యాలయాలలో ప్రచారం నిర్వహించారు. అనంతరం నిరుద్యోగ యువత తో నిర్వహించిన చాయ్ పే చర్చ కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి మాట్లాడు తూ విజ్ఞులైన గ్రాడ్యుయేట్ సోదరులు, ఉద్యోగస్తులు ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తున్న ప్రేమేందర్‌రెడ్డికి మీ అమూల్యమైన ఓటును 1వ నెంబరుపై వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంబూరి రామలింగేశ్వరరావు, రంగా కిరణ్, తేజావత్ బాలాజీ నాయక్, చల్లా నాగులు, భద్రరాజు, నాయుడు రాఘవరావు, గొల్లమందల సతీష్, గొల్లమందల నరేష్, చల్లా కిరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తొలిదశ ఉద్యమకారుల వర్ధంతి సభ

కార్పొరేషన్,మే 24, (ప్రభాతవార్త):

ఖమ్మం మయూరి సెంటర్ అమరవీరుల స్థూపం వద్ద తొలి మలిదశ ఉద్యమకారుడు స్వర్గీయ కీర్తి శేషులు కొలిశెట్టి రాందాస్, మరో ఉద్యమకారుడు ఎం.వర్దాచారి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమానికి బహుళ సంఖ్యలో ఉద్యమకారులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆనాడు ఉద్యమంలో ఆయన పడ్డ కష్టాలను, ఉద్యమ స్ఫూర్తిని పలుమార్లు స్మరించుకొని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్.కాంతేశ్వరరావు, కైలాస్‌నాథ్ టి.రామారావు, ఎండి.జాఫర్, సుబ్బారావు, పాలకుర్తి కృష్ణ, కృష్ణబాబు, దిండిగల రాజేంద్ర, సతం, నర్సిరెడ్డి, రవీంద్ర, సిహెచ్ వెంకటేశ్వర్లు, గోపగాని శంకర్, మలిదశ మహిళా ఉద్యమకారులు ఊర్మిళగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అధీకృత డీలర్‌ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి

## -బీజి-3 హెచ్‌టి పత్తి విత్తనాలు కొనుగోలు చేయవద్దు -మండల ఏవో డి.అరుణకుమారి వెల్లడి



**నేలకొండపల్లి, మే 24 ప్రభాతవార్త:**
వ్యవసాయశాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత డీలర్‌ల వద్ద మాత్రమే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని నేలకొండపల్లి మండల వ్యవసాయశాఖ అధికారిణి దేశబోయిన అరుణకుమారి వెల్లడించారు. శుక్రవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఆరెగూడెం, శంకరగిరితండా గ్రామాలలో రైతులకు ప్రస్తుతంవానాకాలం పంటల సాగుకు అవసరమైన విత్తనాల కొనుగోలు విషయంలో అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలలో మండల ఏవో అరుణకుమారి మాట్లాడుతూ గ్రామాలలో రాత్రికి రాత్రి వచ్చి విక్రయించే నకిలీ విక్రయదారుల నుండి ఎట్టి పరిస్థితులలో విత్తనాలు కొనుగోలు చేయరాదని ఆమె చెప్పారు. బీజి-3 పేరుతో చలామణి అవుతున్న హెచ్‌టి పత్తి విత్తనాలకు జిఈఏసి అనుమతి లేనందున ఈ రకం విత్తనాలను కొనడం, అమ్మడం, సాగుచేయడం నేరమని ఆమె చెప్పారు. నిర్ణీత ఫార్మేట్‌లో ఉన్న బిల్లు (రసీదు)ను దుకాణాదారుడి అడ్రస్ పేరు, సీడ్ లైసెన్స్ నెంబర్, జీఎస్టీ నెంబర్ మొదలగున్నవి ఉన్న రసీదును మాత్రమే అంగీకరించాలని ఆమె చెప్పారు. కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదు తప్పని సరిగా తీసుకోవాలని ఆమె చెప్పారు. రసీదు పై విత్తన కంపెనీ పేరు, విత్తన రకం పేరు, ప్లాట్ నెంబరు, గడువు తేదీ, డీలర్ సంతకం తప్పని సరిగా ఉండేలాగ చూసుకోవాలని ఆమె అన్నారు. లూజుగా ఉన్న సంచులు, పగిలిన ప్యాకెట్‌లు, డబ్బాల్లో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదని చెప్పారు. గడువు దాటిన విత్తనాలను ఎట్టి పరిస్దితులలో కొనుగోలు చేయవద్దని ఆమె చెప్పారు. కొనుగోలు చేసిన విత్తన ప్యాకెట్‌లు, సంచులు, డబ్బాల పైన సీలు ఉందా,లేదా అని సరి చూసుకోవాలని ఆమె చెప్పారు. విత్తన ప్యాకెట్‌ల బిల్లును పంట కాలం పూర్తి అయ్యే వరకు రైతులు భద్రంగా దాచుకోవాలని ఆమె తెలిపారు. అలాగే, సింగారెడ్డిపాలెం, కొరట్లగూడెం, కొంగర, కట్టుకాచారం, కొత్తకొత్తూరు, భైరవునిపల్లి, సుర్దేపల్లి, రామచంద్రాపురం, చెరువుమాధారం, రాజారామ్‌పేట, నేలకొండపల్లి, రాయగూడెం గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం.దుర్గాభవాని, రామకృష్ణ, నిఖిల, అరవింద్, శశిరేఖ, ఉదయ్‌కిరణ్, శిరీష, అవినాష్‌లు విత్తనాల కొనగోలు విషయమై రైతులకు అవగాహన సమావేశాలు నిర్వహించి వారిలో చైతన్యం కల్పించారు. ఆయా గ్రామాలలో జరిగిన సమావేశం లకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులు విత్తనాలు కొనుగోలు విషయంలో అవగాహన కలిగిఉండాలి



**ముదిగొండ, మే 24, ప్రభాతవార్త :**
ప్రస్తుత వానాకాలం పంటల సాగుకు అవసరమైన విత్తనాల కొనుగోలు విషయంలో రైతులకు సరైన అవగాహన కలిగి ఉండాలని ఉండాలని తద్వారా భవిష్యత్తులో జరిగే పంట నష్టాలకు తగిన పరిహారాన్ని పొందవచ్చునని మండల వ్యవసాయ అధికారిణి రాధ తెలిపారు. మండలంలో ని మేడిపల్లి, వెంకటాపురం గ్రామపంచాయతీ కార్యాలయల వద్ద రైతులకు అవగహన కలిపించారు. ఈ సందర్భంగా ఏవో రాధ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన ఆదికృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి గ్రామాల్లో రాత్రికి రాత్రి వచ్చి విక్రయించే నకిలీ విక్రయిదారుల నుండి ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదన్నారు. బిజి 3 పేరుతో చలామణి అవుతున్న యచ్ టి పత్తి విత్తనాలకు జి ఈ ఏ సి అనుమతి లేనందున ఈ రకం విత్తనాలను కొనడం, అమ్మడం మరియు సాగు చేయడం నేరమన్నారు. దూకాణదారుని అడ్రస్ పేరు సీడ్ లైసెన్స్ నంబర్ జిఎస్టీ నంబరు ఉన్న రసీదును మాత్రమే అంగీకరించాలి. విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలి రసీదు పై విత్తన కంపెనీ పేరు విత్తన రకం పేరు, లాట్ నెంబరు, గడువు తేదీ మరియు డీలర్ సంతకము తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలన్నారు. గడువు దాటిన విత్తనాలను ఎట్టి పరిస్థితులలో కోనరాదు కోనుగోలు చేసిన విత్తన పాకెట్లపై ముద్రించిన సమాచారాన్ని బిల్లులో ఉన్న వివరాలతో సరిచూసుకో వాలన్నారు. విత్తన ప్యాకెట్ను బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకోవడం వల్ల జన్యు, స్వచ్ఛత, మొలక శాతం తక్కువైనప్పుడు తగిన పరిహారం కోరే హక్కు రైతుకు ఉంటుందని ఏవో సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మౌనిక పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు రైతులు పాల్గొన్నారు.

# చెల్లని అవిశ్వాసానికి ఆరాటం ఎందుకు?

**మోత్కూర్,ప్రభాతవార్త:**
మోత్కూర్ సింగిల్ విండో చైర్మన్‌పై అవిశ్వాసానికి యాదాద్రి భువనగిరి జిల్లా డిసిఓ అధికారికి 9 మంది మెజార్టీ సభ్యులుగా డైరెక్టర్లు అవిశ్వాసానికి కోరుతూ వినతిపత్రం మంగళవారం అందజేశారు. వివరాల్లోకి వెళితే మోత్కూర్ సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి అవినీతి అక్రమాలకు పాల్పడుతూ సంఘాన్ని తప్పుదోవ పట్టిస్తున్నరని ఆరోపిస్తూ మెజార్టీ సభ్యులు అవిశ్వాసాని కోరారు కానీ కాంగ్రెస్ పార్టీ మోత్కూర్ మున్సిపల్ చైర్మన్‌పై, అడ్డగూడూరు సింగిల్ విండో చైర్మన్‌పై విశ్వాసం నోటీసులు ఇచ్చి బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారి తొలగించి కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం పాఠకుల విధతమే. వీటిని నిశితంగా గమనిస్తున్న బీఆర్ఎస్ పార్టీ మోత్కూర్ సింగిల్ విండో చైర్మన్ కూడా తొలగిస్తారని, అప్పట్లో పుకార్లు రావడంతో జాగ్రత్త పడ్డ పాలకవర్గం గత కొద్ది రోజులుగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీకి చెందిన బయన చంద్రశేఖర్, ఆకుల వెంకటేశం 17, 18, 19 మావేశాలకు హాజరు కాకపోవడంతో వారి సంఘ సభ్యత్వాన్ని రద్దు చేశారు. దీనితో చైర్మన్‌కు సంఘ డైరెక్టర్లకు గత కొద్ది రోజులుగా నూతన భవన నిర్మాణానికి రూ.65లక్షలుతో నిర్మించాలని తీర్మానం చేసి అట్టి బాధ్యతను చైర్మన్ అశోక్ రెడ్డికి సీఈఓ వరలక్ష్మికి అప్పగించారు. వాటి పనిని పూర్తి చేసి 42 లక్షల ఎంబి రికార్డును చేయించారు. అందులో రూ.39లక్షలు చిల్లర నగదు సంఘం నుండి వారికి అప్పగించడంతో వచ్చిన డబ్బులు సంఘ డైరెక్టర్లు ఆశించారని, వాటిని ఇవ్వకపోవడంతో తనపై నిరాధారమైన ఆరోపణ చేస్తూ చైర్మన్‌పై అవిశ్వాసానికి తీరదీపారని సంఘ చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు. దీనితో 13 మంది సభ్యులు ఉన్న సంఘంలో అవిశ్వాసానికి, 9 మంది సభ్యులు కచ్చితంగా ఉండాల్సిన చట్టం ఉంది, అలాంటప్పుడు ఇద్దరు సభ్యత్వం రద్దు కావడంతో విశ్వాసానికి సంతకం పెట్టిన తొమ్మిది మందిలో అవిశ్వాసానికి ఏడుగురు హాజరు కావడానికి అనుమతి ఉంటుంది. దీనితో సింగిల్ విండో చైర్మన్ ఎలా తొలగిస్తారని అంటున్నారు. ముందుగా జాగ్రత్త పడ్డ సింగల్ విండో చైర్మన్ అవిశ్వాసం తెరలేపిన కాంగ్రెస్ పార్టీకి తెలివిగా చెక్ పెట్టినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అవిశ్వాసాన్ని సరియైన బలం లేనప్పుడు అవిశ్వాసంపై ప్రతిపాదనలిచ్చి విఫలం అవడం ఎందుకని పలువురు భావిస్తున్నారు. ముందుగానే అవిశ్వాసాన్ని పెడతారని కాంగ్రెస్ పార్టీ నాయకులు చైర్మన్‌కు లేఖలు ఇవ్వడమే కొంపముంచిందని పలువురు భావిస్తున్నారు. ఏది ఏమైనా అవిశ్వాసం నోటీసులు ఇచ్చినప్పటికీ మెజార్టీ నిరూపించుకుంటుందా వీగిపోతుందా వేచి చూడాల్సిందే.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## బిజేపి నేతల ఎన్నికల ప్రచారం



**నేలకొండపల్లి, మే 24 ప్రభాతవార్త:**
నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజేపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం నేలకొండపల్లి, చెరువుమాధారం తదితర గ్రామాల నందు మండల బిజేపి పార్టీ ఆధ్వర్యంలో బిజేపి నాయకుల బృందం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలోని ప్రభుత్వ కార్యాలయాలు, పట్టభద్రుల ఇళ్ళకు బిజేపి నాయకల బృందం వెళ్ళి కల్సి మెదటి ప్రాధాన్యత ఓటును బిజేపి అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డికి వేసి గెలిపించాలని వారు అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో బిజేపి పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ జి.శ్రీనివాసరావు, నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, మండల ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్, బిజేపి మైనార్టీమోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడుషేక్.షరీఫుద్దీన్, మండల బిజేపి నాయకులు గెల్లా చక్రపాణి, సయ్యద్ మోహినుద్దీన్, సూరేపల్లి జ్ఞానరత్నం, బాజా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో పచ్చిరొట్ట విత్తనాలు



**ముదిగొండ, మే 24, ప్రభాతవార్త :**
రైతులకు పచ్చి రొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ముదిగొండ మండల వ్యవసాయ అధికారిణి రాధా తెలిపారు. పచ్చిరొట్ట విత్తనాలు 250 క్వింటాల జిలుగు, జనుము విత్తనాలు రైతుల కోసం సొసైటీ వద్ద అందుబాటులో ఉన్నాయన్నారు. జీలుగు 30 కేజీల బస్తా రూ. 1116, జనుము 40 కేజీల బస్తా రూ. 1448 ధర ఉందని, పచ్చిరొట్ట విత్తనాలు కావాల్సిన రైతులు తమ పొలం పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ తో స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి కూపన్ తీసుకోని సొసైటీలోని విత్తనాలను పొందవచ్చు అన్నారు. భూసారాన్ని పెంచే ఈ పచ్చరొట్టె ఎరువు విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో రాధ తెలిపారు.

## విత్తనాల కొనుగోలు విషయంలో జాగ్రత్తలు పాటించాలి
## -మండల వ్యవసాయ అధికారి

**శాలిగౌరారం ప్రభాతవార్త:**
వానాకాలం సాగు ప్రారంభమవుతున్నందున రైతులు విత్తనాల కొనుగోలు సమయంలో తీసుకోవాలసిన జాగ్రత్తల గురించి మండల వ్యవసాయ అధికారి, ఏఈవోలు మండలంలోని పలు గ్రామాలలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నకిలీ విత్తనాలు ఎవరైనా అమ్మితే కొనుగోలు చేయరాదని, అలాగే సమాచారం ఇస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రసీదు తప్పనిసరి అని ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. అదేవిధంగా బీటీ విత్తనాలు అమ్మకాలు ప్రభుత్వం అనుమతి లేదని అలా అమ్మిన వారిపై కొన్న వారిపై కూడా చట్టరీత్యా నేరమని, వారిపై చర్యలు తీసుకుంటామని అవగాహన సదస్సు కార్యక్రమంలో రైతులకు తెలిపారు.

# ప్రశాంతంగా పాలీసెట్ ప్రవేశ పరీక్ష

- 6 పరీక్షా కేంద్రాల్లో 1601 మంది హాజరు
- 154 మంది గైర్హాజరు
- నిమిషం నిబంధనతో వెనుదిరిగిన విద్యార్థి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 24 - ప్రభాతవార్త:

ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కాలేజీల్లో 3 సంవత్సరాల ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ డిప్లమా కోర్సులతో పాటు వ్యవసాయ, వెటర్నరీ డిప్లమా కోర్సులలో ప్రవేశం కోసం జిల్లా కొత్తగూడెంలోని కొత్తగూడెం, పాల్వంచలో ఆరు సెంటర్లలో ప్రవేశ పరీక్ష నిర్వహించారు. కొత్తగూడెంలోని సింగరేణి మహిళా డిగ్రీ కాలేజీ, సింగరేణి ఉన్నత పాఠశాల, రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, రుద్రంపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ, సుజాతనగర్‌లోని అబ్దుల్‌కలాం



ఇంజనీరింగ్ కాలేజీ, పాల్వంచలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో పరీక్షలు జరిగాయి. మొత్తం 1755 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 1601 మంది హాజరయ్యారు. 154 మంది గైర్హాజరయ్యారు. డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ నాగముని నాయక్ ఆధ్వర్యంలో పాలీసెట్ ఎంట్రెన్స్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష జరిగింది. గంట ముందు



నుంచే విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్‌ఫోన్లు లాంటివి పరీక్షా కేంద్రంలోకి అనుమతించలేదు. ఒక నిమిషం నిబంధన అమలు చేశారు. సింగరేణి ఉమెన్స్ కాలేజీ వద్ద ఒక విద్యార్థి 5 నిమిషాలు ఆలస్యంగా రావడంతో సిబ్బంది ఒక నిమిషం నిబంధన ఉందని తెలిపారు. దీంతో సదరు విద్యార్థి పరీక్ష రాయకుండానే వెనుదిరిగాడు.

# ఆరోగ్య అవగాహన సదస్సును జయప్రదం చేయండి

కార్పొరేషన్, మే 24,ప్రభాతవార్త:

ఆరోగ్య అభిలాషులు పెవిలియన్ గ్రౌండ్ నడక సాదకులు ఆదివారం నాడు ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యం డాక్టర్ కె.వై.రాంచందర్ రావు, ప్రకృతి వైద్యంపై ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు పెవిలియన్ గ్రౌండ్ నడక సాదకులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వేణు తెలిపారు. ప్రకృతి వైద్యం అవగాహన సదస్సు ఈ ఆదివారం సాయంత్రం 5.30 నిమిషాల నుండి సాయంత్రం 7.00గంటల వరకు పెవిలియన్ గ్రౌండ్ నందు నిర్వహించబడుతుందని సదస్సు లో డాక్టర్‌కె.వై.రాంచందర్‌రావు మాట్లాడుతూ ప్రదర్శనల ద్వారా మరింత అవగాహన కలిగిస్తారని నడక సాదకులు తమ కుటుంబ సభ్యులతో పాటు నగర ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సదస్సు జయప్రదం చేయాలని కోరారు. ప్రకృతి వైద్యంపై జరిగే సదస్సు విజయవంతం కోసం పెవిలియన్ గ్రౌండ్ నందు జరిగే కార్యక్రమంలో జానకి రామయ్య, లక్ష్మణరావు, దామోదర్‌రెడ్డి, నారాయణ, వెంకట్‌బాబు, కృష్ణారెడ్డి, రాము, కెవి.సత్యనారాయణ, కృష్ణజ్యోతి, తార, సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సీఎండీతో ఆస్ట్రేలియా ట్రేడ్, ఇన్వెస్ట్‌మెంట్ కమిషనర్ భేటి



కొత్తగూడెం, మే 24 - ప్రభాతవార్త:

సింగరేణి సంస్థలో రానున్న ఐదేళ్లలో నిర్దేశించుకున్న వంద మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్య సాధనకు అవసరమైన ఆధునిక మైనింగ్ టెక్నాలజీ, శాస్త్ర సాంకేతిక విషయాల్లో సహకారం అందించే విషయంలో ఆస్ట్రేలియా దేశ ట్రేడ్, ఇన్వెస్టిమెంట్ కమిషనర్ డెనిస్ ఈటెన్ సంస్థ సీఎండీ బలరాంతో గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎండీ బలరాం మాట్లాడుతూ... ప్రస్తుతం సింగరేణిలో ఉపయోగిస్తున్న సాంకేతికత, ఈ ఏడాది సాధించిన రికార్డు, ఉత్పత్తి రవాణా, టర్నోవర్, సంస్థ వృద్ధి రేటును వివరించారు. అలాగే బొగ్గు ఉత్పత్తితో పాటు వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా థర్మల్, సోలార్ రంగాల్లోకి విజయవంతంగా అడుగుపెట్టిందని వివరించారు. వ్యాపార విస్తరణలో భాగంగా ఇతర రంగాల్లోని అవకాశాలను పూర్తిగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఆస్ట్రేలియా దేశానికి చెందిన సింటార్స్ తదితర సంస్థలలో మైనింగ్, రక్షణ, సాంకేతిక విషయాల్లో సేవలు స్వీకరించిన విషయాన్ని గుర్తుచేశారు. సింగరేణిలో అమలవుతున్న సాంకేతికతను, సంస్థ చేపడుతున్న నూతన వ్యాపార విస్తరణ చర్యలను స్వయంగా చూసేందుకు నవంబర్‌లో ఆస్ట్రేలియా బృందం సింగరేణి ప్రాంతంలో పర్యటించనుందని ఆస్ట్రేలియా కమిషనర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ రామకృష్ణ దస్త్రాల పాల్గొన్నారు.



# రాష్ట్ర వ్యాప్తంగా కొత్త ట్రిబ్యునల్ చట్టాలపై అధ్యయనం

జిల్లాలో విడతల వారీగా శిక్షణ సదుపాయాలు

చట్టాల్ని సమర్ధవంతంగా అమలు చేయాలి

జులై 1 నుంచి నూతన క్రిమినల్ చట్టాలు

అకాడమీ డైరెక్టర్ అడిషనల్ డిజిపి అభిలాషా బిష్త్

క్రైం ఖమ్మం, ప్రభాతవార్త:



రాష్ట్ర వ్యాప్తంగా కొత్త ట్రిబ్యునల్ చట్టాలపై అధ్యయనం చేస్తున్నా మని తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అడిషనల్ డిజిపి అభిలాషా బిష్త్ అన్నారు. శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ చట్టాల్ని సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు. జులై 1 నుంచి నూతన క్రిమినల్ చట్టాలు పకడ్బందిగా అమల్లోకి తీసుకువస్తామని జిల్లాలో ఎస్పీలు, పోలీస్ కమీషనర్లు సమర్ధవంతంగా దృష్టి కేంద్రికరించాలన్నారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగ్రిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అభినయం అనే మూడు అంశాలపై కొత్త క్రిమినల్ చట్టాలు అమల్లోకి రానున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఆయా చట్టాలకు పోలీస్ అధికారులకు విడతల వారిగా హైద్రాబాద్‌లోని తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్నారని పేర్కొన్నారు. శిక్షణ పొందిన పోలీస్ అధికారులు జిల్లాలోని పోలీస్ సిబ్బంది మొత్తానికి విడతలవారీగా శిక్షణ తరగుతులు ఇవ్వడానికి అవసరమైన సదుపాయాలు సిద్దం చేసుకోవాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొంటున్న అధికారులకు కొత్త క్రిమినల్ చట్టాల్లో నిర్వచనాలు సంస్కరణలు,చేర్పులు తొలగింపులు సవరణపై ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. పిల్లలపై నేరాల్లో సంస్కరణలు దర్యాప్తు ప్రక్రియ ప్రథమ సమాచార నివేదిక, ఫిర్యాదు మోడ్ ద్వారా నేరాల నమోదు విషయాల్లో జాగ్రత్తలు వహించాలన్నారు. కేసుల్లో ఆరెస్టులు కష్టడి బెయిల్, శిక్షకు సంబందించిన ప్రక్రియ బాధితులు ప్రకటిత నేరస్తుడు ఎలక్ట్రానిక్ సాక్ష్యం వంటి అంశాలపై పూర్తి జ్ఞానంతో సన్నద్దంగాఉండటంతో పాటు చట్టాలను తుచ తప్పకుండా అమలు చేయడానికి సాధ్యమవుతుందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్, అడిషనల్ డిజిపి అభిలాష్ బిష్త్ వివరిస్తూ డివిజన్ల పరిధిలోని పోలీస్ సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి వీలుగా ప్రక్క ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు సిద్దం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి లా అండ్ ఆర్డర్ ప్రసాద్‌రావు, అడిషనల్ డిసిపి అడ్మిన్ నరేష్‌కుమార్ కూడా పాల్గొన్నారు.

# వర్షాకాలం నాటికి నగరంలో కాలువలన్నీ శుభ్రం చేయాలి

- ప్రతి డివిజన్ నుంచి ముగ్గురు కాలువలు తీయాలి
- మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభీ

కార్పొరేషన్, మే24, ప్రభాతవార్త:

వర్షాకాలం వస్తున్నందున కాలువలన్నీ శుభ్రంగా చూసుకోవాలని డిపిఆర్‌సి బిల్డింగ్‌లో జవాన్లతో, ఎసైలు, స్పెషల్ ఆఫీసర్‌లతో శుక్రవారం మున్సిపల్ కమీషనర్ తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో వారు మాట్లాడుతూ డివిజన్‌లో పనిచేసే వర్కర్స్ ప్రతి డివిజన్ నుంచి ముగ్గురు కాలువలు తీయడానికి ఉంచాలని జవాన్లను ఆదేశించారు. ఎక్కడ కాలువల శుభ్రం చేశారో ఆ ఇంటివాళ్లతో సంతకాలు సేకరించాలని చెప్పడం జరిగిందిజ ప్రతి ఒక్కరు ఈ సంతకాల సేకరణ పుస్తకం



మెయింటెన్స్ చేయాలని, మెయింటెన్స్ చేసిన బుక్‌కి ఎస్పైలు ప్రతిరోజు చెక్ చేయాలని అన్నారు. ప్రతి సూపర్‌వైజర్ ఆఫీసర్ వారు కేటాయించిన డివిజన్‌లో పర్యటిస్తూ ఆ డివిజన్‌లో పర్యటించిన రోజు కాలువలు ఎక్కడ తీశారు అనేది చూసి చెక్ చేశారు అనేది స్వయంగా పరిశీలిస్తానని చెప్పడం జరిగింది. అంతే ఓపెన్ ప్లాట్‌లో మీరు ఆగకుండా చూడాలని ప్లాట్ ఓనర్‌తో మాట్లాడి శుభ్రపరిచేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఎవరైతే శుభ్రపర్చకుండా ఉంటారో వారికి నోటీసులు జారీ చేయాలని అన్నారు. కాలువలు ఎక్కువగా పూడికలు తీయాల్సి ఉన్న ప్రదేశంలో గ్యాంగ్‌వర్క్స్ పెట్టి వాటిని త్వరగా శుభ్రపర్చాలని అన్నారు. ఈ కాలువల పనిలో పడి డోర్‌టు డోర్ కలెక్షన్‌ని నిర్లక్ష్యం చేయవద్దని ప్రతి రోజు డోర్ టు డోర్ కలెక్షన్ చేయాలని చెప్పారు. క్రిందటి సంవత్సరం ఎక్కడైతే డెంగ్యూ జ్వరాలు వచ్చాయో ఆ ప్రదేశంలో నీటి నిల్వలు లేకుండా డెంగ్యూ దోమలు గుడ్లు పెట్టకుండా ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు. కమీషనర్ స్వయంగా ప్రతి జవాన్‌తో మాట్లాడుతూ వారి డివిజన్‌లో ఎక్కడైతే కాలువలు పుడుకుపోయి ఉన్నాయో అని అడిగి నోట్ చేసుకొని వాటిని ఈ వారం రోజుల్లో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు చెప్పడం జరిగింది.

ప్రతిరోజు మార్నింగ్ స్పెషల్ ఆఫీసర్ అందరూ ఫిల్డ్ మీద ఉండి ప్రతి డివిజన్‌లో ఎక్కడెక్కడ ప్రాబ్లమ్స్ ఉన్నాయో తెలుసుకొని వాటిని త్వరగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని చెప్పారు.

# కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు బుద్ధి చెప్పండి





## రైతు బిడ్డ రాకేష్‌రెడ్డిని గెలిపించండి
## పేదల కష్టాలు తెలిసిన రాకేష్
### పట్ట భద్రుల సమావేశంలో మాజీ మంత్రి హరీశ్‌రావు

సత్తుపల్లి,మే 24,(ప్రభాతవార్త):

గత ఎన్నికల ముందు అములకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను, ఉద్యోగాలిస్తామని నిరుద్యోగులను మోసం చేసిన బీజేపీ పార్టీలకు 27న జరిగే ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పట్ట భద్రులైన ఓటర్లకు పిలుపునిచ్చారు.సత్తుపల్లి ఎంఆర్ గార్డెన్‌లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్ధి రాకేష్‌రెడ్డి గెలుపుని కాంక్షిస్తూ శుక్రవారం పట్ట భద్రుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అధ్యక్షతన వహించగా, ముఖ్య అతిధిగా మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు హాజరై బీఆర్‌ఎస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న రాకేష్‌రెడ్డి రైతు బిడ్డ, పేదల కష్టాలు తెలిసిన వ్యక్తి అని ఆయనకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్ట భద్రులను కోరారు. ఎంఎల్‌సీ సీటు మొదటి నుండి బీఆర్‌ఎస్‌కే వస్తుందని, మేథావులు, విజ్ఞాన వంతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. ఎమ్మెల్సీ అభ్యర్ధి రాకేష్‌రెడ్డిని గెలిపించడం ద్వారా మొద్దు నిద్ర పోతున్న కాంగ్రెస్ కళ్లు తెరిపించాలని ఆయన అన్నారు. నిరుద్యోగు బృతి, మెగా డిఎస్సీ 2 లక్షల ఉద్యోగాలు, ఇస్తానన్నాయన్నీ ఇవ్వలేదని, ఒక నోటిపికేషన్ కూడా ఇవ్వలేదని అందుకే కాంగ్రెస్‌ను తరిమికొట్టాలని పట్ట భద్రులకు హరీశ్‌రావు పిలుపునిచ్చారు. రాకేష్ రెడ్డిని గెలిపిస్తే శాసన మండలిలో కాంగ్రెస్ మెడలు వంచి పని చేస్తారని, హైదరాబాదును కేంద్ర పాలిత ప్రాంతంగా చేయడంతోపాటు మరో పదేళ్ల ఉమ్మడి రాజధానిగా చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని తస్మాత్ జాగ్రత్త అని తన్నీరు హెచ్చరించారు. ఆనాడు కాంగ్రెస్, బీజేపీల వల్ల ఖమ్మం జిల్లాలో 7 మండలాలను కోల్పోవడం జరిగిందని, రాకేష్‌రెడ్డిని గెలిస్తే ప్రజల సమస్యలపై కొట్లాడుతారని ఈ సందర్భంగా హరీశ్‌రావు పట్ట భద్రులకు పిలుపునిచ్చారు. ఎన్‌ఎస్‌పి కింద సాగు చేస్తున్నటువంటి తల్లాడ మండలంలోని నూతనకల్ గ్రామంలో రైతులు సాగునీరు అందివ్వకపోవడంతో క్రాప్ హాలిడే ప్రకటించారని, ఈ దుస్థితి గతంలో ఎప్పుడు రాలేదని హరీశ్‌రావు కాంగ్రెస్ తీరుపై విరుచుకుపడ్డారు. పుట్టిన గడ్డకు సేవ చేసేందుకు అమెరికాలో ఉన్నత మైన ఉద్యోగం వదులుకొని వచ్చిన రాకేష్‌రెడ్డిని గెలిపించుకోవాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు పట్టభద్రులను కోరారు. నీతి నిజాయితీ కలిగిన రైతు బిడ్డ అయిన ఆయనకు రైతులు , పేదలు, బడుగు, బలహీన వర్గాల కష్టాలు తెలిసిన రాకేష్ రెడ్డి గెలిస్తే శాసన మండలిలో క్రియాశీలక పాత్ర పోషిస్తారని ఆయన అన్నారు. ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డిని గెలిపిస్తే శాసన మండలిలో తెలంగాణ హక్కులు సాధిస్తారని నామా అన్నారు. నిరుద్యోగుల భవితవ్యంకోసం వచ్చిన తనను ఆశీర్వదించాలని తనను గెలిపిస్తే పైసా జీతం తీసుకోకుండా వచ్చిన సొమ్ముతో సహాయనిధిని ఏర్పాటు చేసి నిరుద్యోగులను ఆదుకుంటానని ఖమ్మం, నల్గొండ, వరంగల్ శాసనమండలి పట్టభద్రుల బీఆర్‌ఎస్ అభ్యర్ధి ఏనుగుల రాకేష్‌రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, నాగర్‌కర్నూల్ బీఆర్‌ఎస్ ఎంపి అభ్యర్ధి ఆర్‌ఎస్. ప్రవీణ్ కుమార్ (ఐపిఎస్)లు నీతి నిజాయితీకి మారు పేరైన ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని వారు పట్ట భద్రులను కోరారు. బిట్స్ బిలానీలో చదివి చదువులో గోల్ మెడల్ తెచ్చుకున్న విద్యావంతుడు రాకేష్‌రెడ్డిని గెలిపించాలని వారు పట్ట భద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాత మధు, పెద్దిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, పురుషోత్తమ్‌రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, డిసిసిబి డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య, ఎంపిపి, జెడ్పిటీసీ లు దొడ్డా హైమావతి శంకర్‌రావు,కె. రామారావు, బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, మండల బీఆర్‌ఎస్ యూత్ అ ధ్యక్షులు వల్లభనేని పవణ్, నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని పట్ట భద్రులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు లూజు విత్తనాలను కొనుగోలు చేయవద్దు...

### లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయండి

కామేపల్లి, మే 24 ప్రభాతవార్త :

కామేపల్లి మండలంలోని కొండాయిగూడెం, రాయిగూడెం, రుక్కితండా, బండిపాడు, పాత లింగాల, గోవింద్రాల, ముచ్చర్ల, కామేపల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నకిలీ విత్తనాలు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ శుక్రవారం ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.ఖమ్మం వ్యవసాయ సహాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు, మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దేవి సారధ్యంలో వ్యవసాయ విస్తరణాధికారులు, షేక్ మున్నీ, భానోత్ జగదీశ్వర్, బి. మహేష్, జి ఉష, కిన్నెర ప్రతిభ, బి. శ్రీ కన్య రుక్కితండ గ్రామ పంచాయతీ సెక్రటరీ లకావత్ రాజేష్, రైతులు లకావత్ నెహ్రూ, చిన్న పోయిన రామారావు, సిహెచ్ వెంకట రాములు తదితరులు ప్రచారం





నిర్వహించారు.రైతులు నకిలీ విత్తనాలను కొని మోసపోవద్దని తప్పనిసరిగా తెలంగాణ ప్రభుత్వం వారిచే లైసెన్స్ జారీ చేయబడిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి తగిన రసీదులు తీసుకోవాలని కోరారు.విత్తనాలను కొనుగోలు చేసేటప్పుడు రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని విత్తన ప్యాకెట్ల మీద ఉన్న లేబుల్ వివరాలు తయారీ తేదీ, ముగింపు తేదీ, లాట్ నంబర్ వివరాలను చూసి కొనుగోలు చేసుకోవాలని, అడ్వాన్స్ బుకింగ్ ల కోసమని గ్రామాల్లో తిరుగుతూ ప్రలోభాలకు గురి చేసే అపరిచిత వ్యక్తుల నుంచి ఎటువంటి విత్తనాలను కొనుగోలు చేయరాదని, మిరప విత్తనాల లో వైరస్ ను తట్టుకునే రకాలు మూడు సంవత్సరాల పంట కాలం ఉన్న రకాలకు ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేనందున అవి అమ్మే వారి పట్ల తగిన జాగ్రత్తలను పాటించాలని, బిటి 3 హెర్బిసైట్ టోలరెంట్ పత్తి విత్తనాలను అపరిచిత వ్యక్తుల ద్వారా కొనుగోలు చేసి మోసపోవద్దని, అలాంటి సాగు చేయడం నేరం అని అవగాహన కల్పించడం జరిగింది.

### పీడిత ప్రజల కోసం పోరాడిన గిరి ప్రసాద్ ధన్యజీవి



వేంసూరు,మే 24, ప్రభాతవార్త:

భూమి కోసం, భుక్తికోసం, పీడితప్రజల విముక్తి కోసం, దున్నేవాడిదే భూమి కావాలని తుపాకీ పట్టి పోరాడుతూ తుదిశ్వాస విడిచే వరకు ఎర్ర జెండా నీడలో బతికిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ నల్లమల గిరిప్రసాద్ అని ఆయన జీవితం ప్రజా సేవలో ధన్యమైందని ఆయన ఆశయ సాధన కోసం ఆయన మార్గంలో నడవడమే ఆయనకు మనమిచ్చే నిజమైన ఘన నివాళులు అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ కొనియాడారు. శుక్రవారం వేంసూరు మండల పరిధిలోని కందుకూరులో కామ్రేడ్ గిరిప్రసాద్ 27వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఇమ్మడిశెట్టి రామలక్ష్మి, మహిళా సమాఖ్య డివిజన్ నాయకులు షేక్. రంజాన్‌బీ, రైతు సంఘం నాయకులు నారాయణరావు, ఏఐవైఎఫ్ నాయకులు హమీద్, వి.రమేష్, నాగమ్మ, కృష్ణవేణి,ధనలక్ష్మి, వెంకటమ్మ, కుమారి, సత్యం,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మాఫియా ముఠాను పెంచి పోషించింది సండ్రే

### విచ్చలవిడిగా వ్యాపారాలు సాగించిన ముఠా
### ఒకొక్కరిగా ఊరు విడిచి వెళ్తున్న ముఠా
### విలేకరులతో ఎమ్మెల్యే డా. రాఘమయి

సత్తుపల్లి, మే 24,ప్రభాతవార్త:

సత్తుపల్లి ప్రాంతంలో పేకాట, కోడిపందాలు, బెట్టింగ్‌లు, మట్టి మాఫియా, ఇసుక మాఫియా ముఠాలను పెంచి పోషించింది మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యేనని, ఈ విషయం ప్రజలందరికీ తెలుసని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ ఆరోపించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరులతో ఆమె మాట్లాడుతూ సండ్ర వెంకట వీరయ్య ఎమ్మెల్యేగా కొనసాగిన కాలంలో మాఫియా ముఠా విచ్చలవడిగా వ్యాపారాలు చేసి ఎంతో మంది నిరుద్యోగులను, యువతను ఆర్ధిక ఇబ్బందులకు గురి చేశారని ఆమె సండ్ర పై విరుచుకుపడ్డారు. కోడిపందాలు, పేకాట, బెట్టింగ్‌ల వంటి ఆరాచకాలకు పాల్పడిన ముఠాకు తెర వెనుక మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట



వీరయ్య సైన్యాధ్యక్షుడిగా పని చేశారని, నాడు ఆ ముఠాగా వ్యహరించిన వారు నేడు సత్తుపల్లిని విడిచి వెళ్లిపోతున్నారని మిగతావారిని కూడా పంపించి సత్తుపల్లి ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఈ ఐదేళ్ల కాలం జీవించేలా పరిపాలన కొనసాగిస్తామని ఆమె అన్నారు. సత్తుపల్లి ప్రాంతంలో మట్టి మాఫియా, ఇసుక, తదితర దందాలు కొనసాగిస్తున్నామని తనపై, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్‌పై మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆరోపించడాన్ని తాము ఖండిస్తున్నామని అన్నారు. తాము మట్టి, ఇసుక దందా చేసే ముఠాల మాఫియాకు సహకరిస్తున్నామని నిరూపిస్తే ఎమ్మెల్యే పధవికి రాజీనామా చేస్తానని, నిరూపించకుంటే నువ్వు రాజకీయాల నుండి శాశ్వతంగా తప్పుకోవాలని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు సవాల్ విసిరారు. సత్తుపల్లి నియోజకవర్గంలో గత పదేళ్ల కాలంలో చేయలేనటువంటి పనులు ఐదు నెలల్లోనే నియోజకవర్గంలో రూ. 6 కోట్లతో అన్ని గ్రామాల్లో చేతి పంపులువేసి ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కల్పించామని, ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు చెందిన వసతి గృహాల విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను పరిశీలించి వారి సమస్యలను పరిష్కరించామని, ఎమ్మెల్యేగా ఉండి ఏనాడైనా సండ్ర వెంకట వీరయ్య హాస్టల్స్‌ను సందర్శించలేదని వారు ఎద్దేవా చేశారు. రానున్న ఐదేళ్ల కాలంలో సత్తుపల్లి నియోజకవర్గంలో ఎలాంటి దందాలు, మట్టి, ఇసుక, బెట్టింగ్ వంటి మాఫియాలు కొనసాగించకుండా ప్రజలు ప్రశాంత వాతవరణంలో జీవించే విధంగా పాలన కొనసాగిస్తామని డా. రాఘమయి, దయానంద్‌లు తెలిపారు. ప్రజల కోసం గత ప్రభుత్వ అవినీతి అక్రమాలు వెలికి తీసిన తీన్మార్ మల్లన్నపై అక్రమ కేసులు పెట్టి జైలులో పెట్టించినప్పటికీ ప్రజల పక్షాన పోరాడిన తీన్మార్ మల్లన్నకు 27న జరిగే ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు ఒకటి వేసి గెలిపించాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాడ దుర్గా ప్రసాద్, బీసీ సంక్షేమశాఖ జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు శివ వేణు, కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నర్సింహారావు, ఉడతనేని అప్పారావు, దొడ్డా శ్రీనివాసరావు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## రుణమాఫీ కోసం రైతులు ఈకేవైసీ చేయించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రకటించిన విధంగా రుణాలు మాఫీ చేసుకునేందుకు దుమ్ముగూడెం సొసైటీలో రుణాలు తీసుకున్న రైతులు ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని రైతులు తమ తమ ఆధార్‌కార్డు జిరాక్స్ పట్టా పాస్‌బుక్ జిరాక్స్, డీసీసీబీ అకౌంట్ జిరాక్స్, ఫోన్‌నెంబర్‌తో సహా ఈ నెల 27వ తేదీ లోపు దుమ్ముగూడెం సొసైటీ కార్యాలయంలో అందించాలని కార్యాలయ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రుణమాఫీ కోసం రైతులు సొసైటీ సిబ్బందికి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## మనోహరంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## ఫ్రైడే, డ్రై డే కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి శీరీష

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మోరంపల్లి బంజర్ పిహెచ్‌సీ పరిధిలో గల సోంపల్లి గ్రామాన్ని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శీరీష ఆకస్మికంగా సందర్శించి ఫ్రైడే, డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. గ్రామంలో గృమాలను సందర్శించి లార్వా, శానిటేషన్‌ను పరిశీలించారు. స్థానిక ఆశా కార్యకర్త, ఏఎన్‌ఎం బృందాలుగా సందర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే స్థానిక వైద్యాధికారి ఎం.లక్ష్మి సాహితిని మండలంలో జ్వరాల తీవ్రతను అడిగి తెలుసుకున్నారు. ర్యాఫీడ్ ఫివర్ సర్వే నిర్వహించి హెల్త్ క్యాంపులు అవసరమైన చోట పెడుతూ ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు లక్ష్మి సాహితీ, ఎస్యూవో బి జీతు, హెచ్ఐవో రవి, హెచ్‌పి సదాలదేవి, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ఏఎన్‌ఎం లక్ష్మి, ఆశా కార్యకర్త చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటి పేరును బానోత్‌గా మార్చండి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బానావత్‌గా తప్పుగా నమోదైన ఇంటి పేరును గెజిట్ ద్వారా బానోత్‌గా మార్చాలని బానోత్ రాములు అధికారులను కోరుతున్నారు. విద్యార్థుల బాల్యదశలో కొందరు ఉపాధ్యాయుల విధి, విధానాల వల్ల పిల్లల పేర్లను ఇంటి పేర్లను తప్పుగా పలకడం, తప్పుగా రాయవడం వల్ల ఎందరో విద్యార్థులు ఎన్నో అవస్థలు పడుతున్న పరిస్థితి నెలకొంటుందని, ఏజెన్సీలో ఇటువంటి పరిస్థితులు కోకొల్లలన్నారు. తల్లిదండ్రులు నిరక్షర్యాత, వెనుకబాటుతనం కలిగి ఉండటం వల్ల ఉపాధ్యాయులు తప్పగ్గఆ, అనాలోచిత నిర్లక్ష్యధోరణతో రిజిస్టర్లలో, రికార్డుషీటు, టీసీల్లో, వివిధ సర్టిఫికెట్లలో నమోదు చేసి రాసిన పేర్లను, ఇంటి పేర్లను సరిచేసుకోవడం తెలియక చదువురాక తల్లిదండ్రులు పసితనం బాల్యం వల్ల విద్యార్థులు 99 శాతం మంది ఇబ్బందులు పడుతూ కడవరకు అలాగే కొనసాగుతున్న సందర్భాలున్నాయన్నారు. బూర్గంపహాడ్ మండలం అంజనాపురం గ్రామానికి చెందిన తనది అదే పరిస్థితి అని, ఇంటిపేరు సరిగా చెప్పాలంటే బానోత్‌గా ఉండాలి.. ఉపాధ్యాయుల పుణ్యమా అని అదికాస్తా రికార్డు షీట్, టీసీల్లో, సర్టిఫికెట్లలో బానావత్ అని తప్పుగా నమోదు చేయబడిందని, అలా కొనసాగుతూ వచ్చిందని తెలిపారు. తాను గిరిజన సంక్షేమ శాఖలో హిందీ గ్రేడ్-2 ఉపాధ్యాయునిగా 3.03.2003న నియామకం పొంది ఉన్నానని తెలుపుతూ అధికారులు గెజిట్ ద్వారా తప్పుగా ఉన్న బానావత్‌ను బానోత్‌గా మార్చాలని వేడుకుంటున్నట్లు పేర్కొన్నారు.

## కర్రీ నాగేశ్వరరావుని పరామర్శించిన జడ్పీటీసీ దంపతులు

సారపాక ప్రభాతవార్త:



శుక్రవారం సారపాక శ్రీరాంపురం కాలనీ ఏరియాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కర్రీ నాగేశ్వరరావు ఇటీవల ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో గాయపడి, వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న వారిని బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, రామ కొండరెడ్డిలు దంపతులు పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ పీఎస్‌పీడీ బీఆర్‌టీయు అధ్యక్షులు, బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు సానికొమ్ము శంకర్ రెడ్డి, సారపాక టౌన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రధాన కార్యదర్శి తిరుపతి ఏసోబు, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చుక్కపల్లి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో విజయవంతమైన సీపీయం రాజకీయ శిక్షణ తరగతులు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



ఆదివాసీ గిరిజన బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం తమ ప్రాణాలను తుణ ప్రాయంగా విడిచిపెట్టిన నాయకులను తయారు చేసిన ఘనత ఒక సిపిఐఎం పార్టీకే దక్కుతుందని, ఈ గడ్డపై పోరాటాల త్యాగాల చరిత్ర ఎర్రజెండాకే చెందుతుందని సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు స్పష్టం చేశారు. భద్రాచలం పట్టణంలోని పద్మశ్రీ గార్డెన్‌లో నిర్వహించిన ఒక్కరోజు రాజకీయ శిక్షణ తరగతులకు పోతినేని సుదర్శన్ రావు ముఖ్య అతిధిగా హాజరైన కార్యకర్తలకు రాజకీయ క్లాసును బోధించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రావు మాట్లాడుతూ.. ఎంతో మంది నాయకుల బలిదానాలు ఎన్నో త్యాగాలతో నిర్మితమైన మార్క్సిస్టు పార్టీలో కొంతమంది నాయకులు బూర్జువ రాజకీయ పార్టీలలోకి వలస వెళ్లినంత మాత్రాన ఎర్రజెండాకు వచ్చిన నష్టమేమీ లేదని, నిజాయితీ నిస్వార్థం కలిగిన ఎంతోమంది కార్యకర్తలు జెండా మోయటం సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులకు పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ప్రిన్సిపాల్‌గా వ్యవహరించగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ ప్రసంగించారు. ఈ శిక్షణ తరగతులలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, ఎర్రంశెట్టి వెంకట రామారావు, పారెల్లి సంతోష్ కుమార్, నాదెండ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు టీ.సీతాలక్ష్మి, చుక్క మాధవరావు, ఎం.వి.ప్రసాద్‌రావు, కోరాడ శ్రీనివాస్, వస్తేల జ్యోతి, కుంజ శ్రీను, జీవనజ్యోతి, హెచ్చి ఫిరోజ్‌తోపాటు పట్టణ స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాన్ని అభివృద్ధి దశలో తీసుకెళ్తా

-అంబాలా రాజుకుమార్

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండలంలోని ఇంద్ర నగర్ గ్రామపంచాయతీ కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీకాగా అభివృద్ధి అంతగా జరగలేదని సర్పంచి పదవినీ కల్పిస్తే ప్రజలు గెలిపిస్తే అభివృద్ధి దశలో తీసుకువెళ్తానని ఈ సందర్భంగా అంబాల రాజుకుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామము సిద్దిపేట హైవే రోడ్డు మీద ఉన్నందున ఇరువైపుల మురికి కాలువలు మరుగుదొడ్లు విశాలమైన రోడ్లను ఏర్పాటు చేసి విద్య వైద్యం ఇతర సౌకర్యాలు ప్రజలకు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా అన్నారు. ఏలాంటి పదవులు లేకున్నా స్వయంకృషితో ఇంద్రనగర్ గ్రామాన్ని సొంత ఖర్చులతో కొంతవరకు అభివృద్ధి చేసానని, సేవాభావంతో మీ ముందు ఉండి ప్రజలకు సేవా చేసే భాగ్యం కోపించి సర్పంచ్ పదవికి ఒక అవకాశాన్ని కల్పించి నాకు న్యాయం చేయాలని మీ కుమారునిగా, తమ్ముని‌గా, అన్నగా సేవలు అందించే భాగ్యం నాకు కల్పించాలని ఇంద్రనగర్ ప్రజలను కోరుకుంటూ అభివృద్ధి దశలో గ్రామాన్ని తీసుకువెళ్తానని ఈ సందర్భంగా పత్రికకు తెలియజేశారు.

## తీన్మార్ మల్లన్నకు జీటీఏ మద్దతు

కాజీపేట, ప్రభాతవార్త :



వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టబద్రుల ఎమ్మెల్సీ పదవికి పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం మద్దతు తెలుపుతున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాసం ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు హనుమకొండలోని హరితహోటల్‌లో తీన్మార్ మల్లన్నను ప్రభాకర్ శుక్రవారం కలుసుకున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్న పత్రాన్ని తీన్మార్ మల్లన్నకు అందించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ..ప్రభుత్వ ఉపాధ్యాయుల హక్కుల సాధనకై తమవంతు సహాయసహాకారాలను అందించాలని తీన్మార్ మల్లన్నను కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## పట్టభద్రుల ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్ధిని గెలిపించాలి

ప్రభాతవార్త- బాలసముద్రం:



తెలంగాణలో ఉమ్మడి నల్గొండ-వరంగల్-ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎన్నారై బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు అనిల్ కూర్మాచలం పట్టభద్రులను కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో మాత్రమే కాకుండా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఆకాంక్షలను అనుగుణంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ మాత్రమేనని, కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని గుర్తు చేశారు. నేడు ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఓటర్లంతా విజ్ఞతతో ఆలోచించి ప్రజలపక్షాన ప్రశ్నించే బిఆర్ఎస్ గొంతుకు మద్దతుగా నిలిస్తే కేవలం పట్టభద్రుల సమస్యలే కాకుండా యావత్ తెలంగాణ ప్రజలకు అండగా ఉండి పోరాడుతారని కాబట్టి ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు. ప్రపంచ వ్యాప్త ఎన్నారైలంతా బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఉమ్మడి నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రులను కోరారు.

## కాంగ్రెస్ నాయకుడి కుటుంబానికి పరామర్శ

పర్వతగిరి, మే 24, ప్రభాతవార్త

పర్వతగిరి మండలం గోపనపల్లి గ్రామానికి చెందిన మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండి. మహబూబ్‌పాషా తల్లి బిపాషా ఉదయం అనారోగ్యంతో మృతిచెందగా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్‌రావు ప్రార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోపనపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు నాగార్జున, కొంకపాక ఉసర్పంచ్ రంగు రంజిత్‌గౌడ్, దేవస్థానం చైర్మన్ రాజు, బెల్లం కుమారస్వామి, దేవేందర్, బొక్కల బాబు, గ్రామ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.